R. N. 3152.

23-9-49 శుక్రవారము

జమీన్ రైతు

2 అణాలు 'THE ZAMIN RYOT' An Andhra National Kisan Weekly, Nellore

సంపుటి 20 | సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు | సంచిక 38

పెన్నప్రవాహం 27 అడుగులు

గత 67 సం. రాలలో యింత వెల్లువరాలేదు

పెన్నకు గత రెండుమూడు రోజులుగా నీళ్లు హెచ్చుచున్నవి. ఈరోజు (23-9-49) మధ్యాహ్నం 25-9 అడుగులున్నది. 27 అడుగులవరకు నీళ్లు హెచ్చవచ్చుని పి.డబ్ల్యు.డి. వారి అంచనా. ఇప్పటికి 67 సంవత్సరముల యీవల యింతపెద్ద ప్రవాహం రాలేదు. 1946 లో అ. 25-6 అం. మాత్రం వచ్చింది. ఇదివరకటి ప్రవాహపు కొల్తల వివరం-

1874	27 - 4 అ.
1852	24 - 5 ,,
1882	28 - 3 ,,
1903	23 - 0 ,,
1909	25 - 3 ,,
1946	25 - 6 ,,
23-9-1949	25 - 9 ,,

ఇప్పటికే రంగనాయకుల పేట వీధులలో నీళ్లున్నవి.

ఏటి నీళ్లు పెద్దాసుపత్రి లెవల్‌కు వున్నది. హెచ్చే అవకాశంవుంది కాబట్టి రోగులను మార్చ ప్రయత్నం చేస్తున్నారట.

మినగంటివద్ద ఏటికట్ట తెగి పూరుమట్టూ నీరు చుట్టుకున్నదని, కలెక్టరు అధికారుల అధికార్లుపోయి తగిన జాగ్రత్త చేసి వచ్చారని తెలుస్తున్నది.

నీటిమట్టం

పెద్దకాల్వ పాయదల	600 ఘ. అ.
సంగం ఆనకట్టపైన	9-7 అ.
కనిగిరి రిజర్వాయరు	20-7 అ.
సర్వేపల్లి ,,	9-6 అ.
నెల్లూరుచెరువు	16-0 అ.

వర్షం :—

19-9-49	2 - 08 వంతులు
20-9-49	1 - 70 ,,
21-9-49	4 - 09 ,,
22-9-49	0 - 75 ,,
మొత్తం...	8 - 57 ,,

నెల్లూరుకు గాలిదెబ్బ తప్పిపోయింది. ఈరోజు బాగా ఎండ కాస్తున్నదివరకు 27. అ.కు పైనరాదని, భయంలేదని చివరవార్త.

మద్రాసురాష్ట్రంలో ఒక్క విశాఖజిల్లాకు తప్ప, తక్కిన జిల్లాబోర్డులన్నిటికి ఎన్నికలు జరిగి పోయాయి. వివిధజిల్లాబోర్డులలో వివిధపార్టీల బలాబలాలీ క్రిందివిధంగావున్నాయి—

జిల్లా	కాంగ్రెసు పక్షం	కాంగ్రెసు వ్యతిరేక పక్షాలు
(1) రామనాడు	46	6
(2) మధుర	46	6
(3) చెంగల్పట్టు	30	18
(4) తంజావూరు	36	16
(5) సేలం	32	20
(6) కోయంబత్తూరు	39	13
(7) నీలగిరి	19	13
(8) ఉత్తరార్కాడు	32	18
(9) తిరునల్వేలి	48	4
(10) తిరుచునాపల్లి	22	30
(11) దక్షిణార్కాడు	23	28
(12) నెల్లూరు	41	11
(13) గుంటూరు		
(14) పశ్చిమకృష్ణ	26	1
(15) తూర్పుకృష్ణ	20	5
(16) పశ్చిమగోదావరి	31	12
(17) తూర్పుగోదావరి	43	9
(18) కర్నూలు	43	9
(19) కడప	39	13
(20) చిత్తూరు	44	8
(21) అనంతపురం		
(22) బళ్ళారి		

తమిళజిల్లాలలో ఒక్క జిల్లాబోర్డును కాంగ్రెసు పూర్తిగా కోల్పోయింది. తిరుచునాపల్లి బోర్డుకు 22 మంది కాంగ్రెసుసభ్యులొస్తే, 30 మంది కాంగ్రెసేతర సభ్యులొచ్చారు.

* * *

ఫలితాలనుగమనిస్తే మొత్తంమీద కాంగ్రెసుకు చెప్పుకోదగ్గ మెజారిటీవున్నా, కాంగ్రెసువ్యతిరేకుల బలంకూడా తోసివేయరానంతగా వచ్చింది అనేదితేల్తుంది. అన్ని జిల్లాలలో దాదాపు అన్ని సర్కిళ్లకు కాంగ్రెసు అభ్యర్థులతో స్వతంత్రులుగాని, సోషలిస్టులుగాని, కమ్యూనిస్టులుగాని పోటీ చేశారు. సోషలిస్టు-కమ్యూనిస్టులపోటీ వటుంచినా, స్వతంత్రులపోటీ గట్టిగావుండి, కొద్ది తేడాతో పెక్కుచోట్ల కాంగ్రెసు గెల్వడం జరిగింది. ఏనాడు లేనట్టుగా, కాంగ్రెసుతో యింత నిర్భయముగా యితరులు పోటీకి తలపడడానికి కారణమేమిటి?

కాంగ్రెస్ పలుకుబడి క్షీణించిందా? కాంగ్రెస్ సిద్ధాంతాల పట్ల ప్రజల విశ్వాసం సడలిందా? లేక కాలపరిస్థితుల, సమస్యల అర్థంచేసుకోలేని ప్రజల బాధ్యతా రహిత విమర్శలు, కాంగ్రెస్‌ను పడగొట్టి తాము పెత్తనం చెలాయించాలని ప్రయత్నిస్తున్న కమ్యూనిస్టు, సోషలిస్టు పార్టీలవంటి పార్టీల పెడవాదాలు, దుర్విమర్శలు కాంగ్రెస్ పలుకుబడిని కొంత తగ్గిస్తే తగ్గించి వుండవచ్చునుగాని, ప్రజలలో కాంగ్రెస్ పై నేటికీ అపార భక్తి ప్రేమాభిమానా లున్న వని యీఎన్నికలు రుజువుపరచాయి.

అయితే యీ ఎన్నికలలో విజయానికి కాంగ్రెస్ యింత శ్రమపడడానికి కారణం కాంగ్రెస్ వాదాలలోని మనస్పర్థలే. కాంగ్రెస్ చాలచోట్ల ఓడిపోవుటకు కారణం యోగ్యతగల అభ్యర్థుల నిలపకుండుటయే!

కాంగ్రెసు వాదులు యింతనీచాతి నీచంగా యిదివరకెన్నడూ దిగజారి పోలేదేమో!

ఈ ఎన్నికలలో ఒక్క కాంగ్రెస్‌వాదే ఒకసర్కిల్‌లో కాంగ్రెస్‌కు, ఇంకొక సర్కిల్లో స్వతంత్రునకు, మరొక సర్కిల్లో కమ్యూనిస్టుకు, యింకోసర్కిల్లో సోషలిస్టుకు సహాయం చేయడం జరిగింది. అంటే ఒక సర్కిల్లో కాంగ్రెస్ విజయానికి తోడ్పడ్డ వ్యక్తి, మరొకచోట కాంగ్రెస్ పతనానికి తోడ్పడమిచ్చాడన్నమాట. ప్రతి జిల్లాలో యిదేవిధంగా జరిగింది.

కాని ఏమిప్రయోజనం? బహిరంగ శత్రువుల ప్రమాదంకంటే, అంతఃశత్రువుల ప్రమాదమే కాంగ్రెస్‌కు హెచ్చవుతున్నది. ఇది నేడు జిల్లాబోర్డు ఎన్నికలలో పూర్తిగా ప్రతిబింబించింది. అంతరంగికులైనా సరే ఈ అంతః శత్రువుల ప్రమాదాన్నుండి కాంగ్రెస్ సంస్థను రక్షించి నేటిమండైనా కఠినంగా వ్యవహరించి, కాంగ్రెస్‌ను నడపకపోతే వచ్చే ఎన్నికలలో పూర్తిగా దెబ్బతింటుంది. కాంగ్రెస్ దెబ్బ తింటే దేశస్థితి కల్లోలమనేదిస్పష్టం.

విమర్శలు - విశేషాలు

ఒక్క నెల్లూరుజిల్లా తీసుకొండి- వ్యక్తులకు లోలోపలసహాయంచేయడమటుంచిఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడంతటివాడు ఒక పత్రికపెట్టి బహిరంగంగా కాంగ్రెస్ అభ్యర్థులను దూషిస్తూ కాంగ్రెస్ వ్యతిరేకులగు స్వతంత్రులకు ప్రోత్సాహ మిచ్చాడంటే కాంగ్రెస్ పరువు ఎంతమాత్ర ముంటుందో ఆలోచించండి. తన అభ్యర్థి విజయానికి, కమ్యూనిస్టుల విడుదల చేయించి, వారి సహాయ, సహకార సంపత్తిని సంపాదించే నీచానికికూడా ఒక బాధ్యతగల కాంగ్రెస్‌వాది పాల్పడ్డాడంటే ఆంధ్ర కాంగ్రెస్ ప్రజలలో తలఎత్తుకోగలదా? తన కార్యవర్గంలోని సభ్యునిచే నడుపబడే పత్రికను కాంగ్రెస్ వ్యతిరేక ప్రచారానికి కాంగ్రెస్ ప్రత్యర్థులు వుపయోగించుకొన్నారంటే ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కాంగ్రెస్ అభ్యర్థులను బలపరచమని ఏనోటితో చెప్పగలుగుతుంది? ఈపత్రికవ్యతిరేక ప్రచారంవల్లనే యింతమంది కాంగ్రెస్‌వాదులు ఓడిపోయ్యారంటే సత్యదూరంగాదు

ఇప్పటిఎన్నికల కాంగ్రెస్‌వ్యతిరేకప్రచారం అటుంచినా, అంతకుముందుకూడా- కాంగ్రెస్ పై కమ్యూనిస్టు, సోషలిస్టుపక్షాలు చెయ్యనంత వ్యతిరేకప్రచారం ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గసభ్యుని స్వంతపత్రిక చేసింది, చేస్తున్నది, బొమ్మలు చిత్రించి, కాంగ్రెస్‌పై ఎనలేని అన్యాయము, ద్వేషాన్ని రెచ్చగొట్టింది.

వ్యక్తుల అధిక్యాలు వదలిపెట్టుకొని ఆయివాయాక్షేపసమయంలో కాంగ్రెస్‌ను పునరుద్ధరింపచేయాలనే ఆచార్యరంగాగారి, తమరిహా అంత రంగికంగాకూడా గమనించాము. కాంగ్రెస్ వాదులలో, అవినీతిపెరిగి పోతున్నందుకు తన హృదయావేదనను వెల్లడిస్తూ, దిన్నివారణార్థం నిరసనవ్రతానికి గడంగుతానన్న ఓబులరెడ్డిగారి బాధనుకూడా మాదాం.

రంగాజీకి, ఓబులరెడ్డిగార్లకు మా ప్రత్యేక వినతి-: నెల్లూరుజిల్లాలో కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుని కాంగ్రెస్ వ్యతిరేక ప్రచారం వెంటనే కట్టిపెట్టించండి. అందరు వ్యక్తులను ఒకటిగా చేర్చి, సామరస్యంకు దర్పణ గలిగితే ధన్యులం. అది లేకపోతే కాంగ్రెస్ నెత్తిన రెండు రాళ్లు పడకుండా చేయడమైనా అవసరంగదా!

ఈఎన్నికలలో కాంగ్రెస్ ప్రచారం పూర్తిగాలేదు. కాంగ్రెస్‌వ్యతిరేక పార్టీలు ప్రజలలో కలిగించిన అపోహను పోగొట్టేవాడుకు లేకపోయ్యాడు. కాంగ్రెస్‌కు ఎందుకు ఓటివ్వాల అనిచెప్పేదిక్కుకూడా లేకుండాపోయింది. వచ్చే ఎన్నికలలోయిట్లనే ప్రచారం జరిగితేదానిస్థితి వేరుగా చెప్పబనిలేదు.

ఇప్పటివరకు జరిగిపోయిందేమో జరిగిపోయింది. ఇకనైనా కాంగ్రెస్‌వాదులకు- ముఖ్యంగా పదవులలో వుండేవారిని ప్రజలలోకి మరలించకపోతే ప్రయోజనముండదు. ఈ జిల్లా బోర్డులకు సమగ్రకార్యవిధానం రాష్ట్ర కాంగ్రెస్ నిర్ణయించి అన్నిజిల్లాబోర్డులు ఆ కార్యక్రమాన్నమలు పరచునట్లు చేయవలెను. శాసనసభ ఎన్నికలలోపుగ కాంగ్రెస్‌కు ఓటిస్తే కొంత లాభముంటుందనే వాతావరణం యీ జిల్లాబోర్డు పరిపాలనద్వారా కాంగ్రెస్ కలుగ చేయవలెను. జిల్లాబోర్డు పరిపాలనలో యిదివరకు కాంగ్రెస్‌పైవున్న అవినీతిమచ్చ మాసిపోవునట్లు చేయవలెను. ఇవన్నీ వెన్వెంటనే జరగకపోతే వచ్చే ఎన్నికలలో ప్రజలముందు నిలబడి ఓట్లు అడగడం కష్టమౌతుంది. ఇప్పుడే మేల్కొనడమవసరం-

* * *

కొరక 12 వ పేజీలో—

నెల్లూరు మణిటాకీస్‌కు

వచ్చుచున్నది

★ ★ ★

స్వస్తిక్ ఫిలిమ్సువారి తెలుగుచిత్రం

ధర్మాంగద

కృష్ణవేణి - ఋష్యేంద్రమణి - లింగమూర్తి

డాక్టరు సుబ్బారావు - రాళ్లబండి నటించారు

గోతితోపోయేది చేతులారా గొడ్డలితోపోయేట్టు చేయవద్దు

లోకాభిరామాయణం

* * * చుండి జగన్నాధం * * *

కాశ్మీర్ వివాదంలో ఇప్పుడు కలిగిన విషాద స్థితికి కారకులు బ్రిటిష్ తంత్రజ్ఞులు, అమెరికన్ తోడుకొంగలని స్పష్టంగా విరూపణ వివరిం. ప్రపంచరాజ్యసమితి భద్రతా సంఘంవారి కాశ్మీర్ కమిషన్ ఇండియా, పాకిస్తాన్ రాజ్యాలను రెంటిని సంప్రతింపులకవలసినదే పరమాశయం కలిగి వచ్చి ఇండియాకు చెప్పినది పాకిస్తానుకు చెప్పక కదలివేసినదని, మొదట మాంచెస్టర్ గార్డియన్ పత్రిక. పిదప క్రైస్ట్స్ పత్రిక సంపాదకీయములు వ్రాసినవి. వీనిటి ఆ వివాదంపై ఆలాద్ కాశ్మీర్ పటాలములను రద్దుకేసేవరకు. రద్దు చేయాలని ఇండియాతో కమిషన్ ఏకీభవించినది. పాకిస్తానుతో ఆమాటనెప్పలేదు. ఏతే ఈకమిషన్ విధాతలెవరో? బ్రిటన్ అమెరికాలు.

ఇండియా-పాకిస్తాన్ మార్గాలములు కాశ్మీరం రొచ్చెలోనుకు కలహించడం బ్రిటిష్ అమెరికన్ పాశ్చాత్య పత్రికల వాద మర్మకుటమునకు లాభపాటిచేరం. కాశ్మీరమునకు, సోవియట్ రష్యాకు మధ్య గిల్గిట్ ద్వారం కీలకప్రదేశంలో వున్నది. ఉత్తర కాశ్మీరంలో ఎవరినైన వుండవలెనే విషయానికి సంబంధించిన కేసీలో అంతరంగికంగా పై పరిపాలకీలక సంరక్షణ పశ్నే ఇమిడివున్నది. ఈ పరిపాలకోసమే ఇండియాకు కాశ్మీరం అనిలే ముఖ్యం. లోయడ అక్కడ బ్రిటిష్‌వారి మిలిటరీ మకాంవుండేది. దానిని సామ్రాజ్యవాదపు గుడారంఅని వర్ణించినందుకు కార్మిక నాయకుడైన నింబ్కర్‌భాయికి వెన్నపట్టంలో శిక్ష విధించడం జరిగింది. (ఇది బ్రిటిష్ హయాంలో మాటలో కాని. పాలకులలో పాత్రవారి కీనిమయం గుర్తే). పరిమిలాన బ్రిటిష్ మిలిటరీనుకాం అక్కడ నుంచి వైదొలగినది. పిమ్మట తిమ ఆధిస్సులతో స్థాపితమైన పాకిస్తాన్ చేతిలో అమకాంవుంచే భాగుండును అని లీలలోన బ్రిటన్ ఆశించింది. ఆనుకోరథం సిద్ధించేవరకు మాస్కోనుంచి లాయకత్ ఆలీఖాన్‌కు ఆహ్వానంవచ్చింది. వెనములో నుంచి నిష్పలోకి వచ్చామే అని బ్రిటిష్‌వారు భావించారు. కాని తెరుకు ఇది సమయంకాదు. ఈసమయంలో ఒకపక్షంగా నిందను ఇండియా మీదనే పడవేసి, పాకిస్తాన్ పరిజాభిప్రాయాన్ని ఆకర్షించవలెనని సంకల్పించి, క్రైస్ట్స్ పత్రిక (లండన్) ఇట్లన్నది: "కాశ్మీరం కేసీలో రాజీ మార్గాన్ని సూచించిన ట్రూమన్ (అమెరికా ప్రెసిడెంటు), అట్లీ (బ్రిటిష్ ప్రధాని) గారల సలహాను ఆమోదించిన పాకిస్తాన్ వైఖరి హర్షింపదగినది. ఆసలహాను నిరాకరించిన ఇండియా వాయకుల పరివర్తన మెచ్చదగినదికాదు.

ఇండియా నాయకులపై క్రైస్ట్స్ పత్రికలో ఇంకా ఇలాకోపంగా వ్రాశారు: "షేక్ పరిపాలకారం కాకముపే, కాశ్మీర్‌మంచి ప్రతినిధులను ఇండియా పరిషత్తులోకి తీస్కోవడం తప్పఅని మా అభిప్రాయం"

కాశ్మీర్ ఇండియాకు వీనాడో చేరింది. అంగ చేత దాని ప్రతినిధులు ఇండియా పరిషత్తులోకి రాకమానరు. వెనుగులాటకు వచ్చింది పాకిస్తాన్. పితలాటకమునకువచ్చింది బ్రిటన్. ఈనాటకమును కప్పిపుచ్చేది క్రైస్ట్స్ పత్రిక. అమెరికా ఇందుకు చేదోదు, వాదోదు. ఈసల్లురు కాశ్మీరమునకుగానీ, ఇండియాకుగానీ ఎన్నడూ మిత్రులు కాజాలరు. అందుచేత ఇండియా ప్రధాని, ఉపప్రధానికలిసి చర్చించి, ట్రూమన్, అట్లీ సూచించిన మధ్యవర్తిత్వం అక్కరలేదని చెప్పడంలో మంచి పనిజరిగింది. ఇండియా పరిజాభిప్రాయం కోరే మార్గం అట్టిదే.

కాని, హైదరాబాదులోవలె గోటితో పోయేది, చేతులారా గొడ్డలితో పోయేట్లు చేయవద్దని మాత్రం హెచ్చరిక చేస్తున్నాము.

*** *** ***

చైనాలో యూనాన్ రాష్ట్రంలోని అధిపతి జనరల్ లూహాన్ మాడావిడి అంతలోనే ఆఖరయింది. జంగ్-కై-షేక్‌తో అతనికి సమాధానం కుదిరింది. లూహాన్ పచ్చి మిలిటరీ కాడిపరిపాలకుడు. (చైనాలో పాయిగాలు పంస్థానాధీశులు యిట్టివారే. ఇప్పటికీ కొందరపాయిగాల ప్రత్యేక మిలిటరీ సిబ్బంది అక్కడక్కడా నామకావున్నది. మొన్నటి జాగీర్లరద్దు చట్టపరికారం జాగీర్లతోపాటు పాయిగా, సంస్థానం అన్నీ రద్దయి పోగలవు, చైనానిండా పూర్వం మిలిటరీ రాడీ పరిపాలకులు చెలరేగేవారు. రాష్ట్రాలకు అధిపతులువారే. వారిని వారమార్చి, పరిజాస్వామిక మను చైనాలో కొలకొల్పి వలెనని 1927-28 సం వత్సరములలో పరిజాయత్నం చేసింది. రష్యా లోడ్యాలు, కమ్యూనిస్టుల ఆగ్రహానికి జంగ్ కై షేక్ శాయకుడు, చైనుకాలీ పంథాల పరిజల పరిచారం, ఆ ఉద్యమంయొక్క విశిష్ట లక్షణములు. ఉత్తరాదిగ వెళ్లిన ఈ దోభథ్తుల దండు చాలవరకు తమ ఆశయమును నెగ్గించినది. అంతలోనే జంగ్ కైషేక్ వెనకదుగువేసి, పాంథులో అమెరికన్ బ్రిటిష్ వ్యాపారులతో రాజీపడి, ఉద్యమాన్ని ఆపుజేసినందువల్ల కొందరు మిలిటరీ కాడిపాలకులు దేశంలో మిగిలిపోయినారు. వారిలో లూహాన్ ఒకడు. ఈ పాలకులలో కొందరు వెలెలు, దోభథ్తులు.

లూహాన్ పాలించే యూనాన్ రాష్ట్రం బర్మాలోని యూనాన్ రాష్ట్రాన్ని ఆనుకొనివున్నది. ఇండోచైనాకుసైతం అది సరిహద్దు. పయాంకూడ దూరానలేదు. కమ్యూనిస్టులతో పచారించి, అవకాశవాదియై, లూహాన్ తిరుగుబాటుచేస్తాడని

—కొరవ 11 పేజీలో

ఇంకెక్కడి కుటుంబరావు!



లైలా-మజ్నూలో భానుమతి

ఆంధ్ర సినిమాలోకానికి అపూర్వ శోభ చేకూర్చిన శ్రీ రాళ్లబండి కుటుంబరావుగారి మరణవార్త విషాదంతో వినిపిస్తున్నాం. వీరు బందరులో 12 తేదిరాత్రి క్షయవ్యాధితో మరణించారు. ఇద్దరు ఆడపిల్లలూ, ముగ్గురు మగపిల్లలు తిండిగినిళోల్లోయి దుఃఖ సముద్రములోతోర్చియబడ్డారు—

కుటుంబరావు 'ద్రోహి'లో జమీందారుగా మన కళ్లెదుట ఇంకా ప్రత్యక్షమూతూనేవున్నాడు. ఒక సజీవమైన చక్కనిపాత్రను నిర్వహించి రాళ్లబండివారు అమరజీవులయ్యారు.

వీరుగుడివాడతాలూకాలోని బల్లిపర్రగ్రామంలో సంపన్నకుటుంబంలో జన్మించారు. 11-వ ఏటనే సంస్థాన నిర్వహణ తలపైన పెట్టుకొని ధర్మధారంతో చదువునిలిపేశాడు. 14-వ ఏట పెండ్లిఅయింది. రామదాసునాటకంలో అనుకోకుండానే తానీపాపేమం చేయడంతో మొదలైంది, ఇలని నటనాశక్తి. మిత్రుడు భీమవరపు నరసింహారావుగారి ఆహ్వానంఅందుకొని 40 పీండ్ల వయస్సులో 'మీరాబాయి' చిత్రంలో భానుసింహుడి పాత్ర పోషించాడు. తర్వాత 'ధర్మపత్ని' లోనూ, 'పత్ని'లోనూ నటించి తన ప్రతిభను ప్రదర్శింపచేశారు. అన్నింటికంటే పిన్న నాటి "ద్రోహి"లో నటించినపాత్రను చెప్పుకోకతీరదు. 'ధర్మాంగద' వీరి కడపటిచిత్రం.

కుటుంబరావు పోయాడంటే మన సినిమారంగం ఎటువంటి రత్నాన్ని పోగొట్టుకుంటో చెప్పనవసరంలేదు. వీరిమరణం ఆంధ్రులను దుఃఖంలో ముంచివేసింది. కుటుంబరావు కుటుంబానికి మన సానుభూతిని తెల్లడిస్తాం—

★

భరణీవారి "లైలామజ్నూ" తెలుగు తమిళ భాషల్లో తయారై ఆంధ్ర, తమిళ కర్ణాటక దేశాలలో దిగ్విజయ యాత్రకు సంసిద్ధమౌతూంది. వాహినీ స్టుడియో ప్రాంగణంనుంచి వెలికి వస్తూన్న పరిణామ చిత్రం ఇదే. దర్శకుడు రామకృష్ణ "గత్నేమాల"లో కంటే ఎక్కువ కృషిచేసి హిందీ లైలామజ్నూ చిత్రాన్ని కేవిధంగానూ తీసిపోకుండా, చక్కని చిత్రాన్ని సృష్టించినట్లు వింటున్నాం. భానుమతి లైలా పాత్రిలో వివిధమై ప్రేక్షకుల హృదయాలను రంజింప చేస్తుందట! విజయదశమివాడే వినాయకుడు విజయం చేస్తుంది. మూడాంగా!

* * *

వేమన, పోతన, చిత్రాల నిర్మించి తనకిరా విశిష్టతను చాటిన శ్రీ కె. వి. రెడ్డి బి. యస్ సి. (ఆనర్స్) "గుణసుందరి కథ"ను త్వరలోనే విడుదల చేయబోతారు. మంచి సాంఘికచిత్రాలు నిర్మించగల వాహినీవారు జానపదచిత్రానికి పూనుకున్నందుకు విచారపడినా, వినోదమిచ్చి ఆనందపరచగల చక్కని చిత్రం కే. వి. రెడ్డిగారి చేతిక్రింద తయారై వుంటుందనే తలుస్తాం. వినిగిన ఉసురకు వినోదంకూడా కావలసిందే. "గుణసుందరి" ఇంతవరకు వచ్చిన జానపద చిత్రాలలోకి, శిల్ప నిశేషాదులచేత మేటి అనిపించుకుంటుందా?

* * *

భర్మాంగదుడు వస్తున్నాడు. మన ముసలమ్మ లందరికీ తెలిసిన పాము పాటను స్వస్తిక్‌వారు చిత్రరూపాన సృష్టించారు. మంచి నటీనటులుండటంవల్ల చిత్రంలో మెఱుగు కనిపించవచ్చు.

—కొరవ 11 పేజీలో

చిత్రజగత్

★

'ఆమంచర్ల'

కామినియామనూనె [రిజిస్టర్డు]

శిరోజములకు - మెదడుకు - అద్భుతమైన శాస్త్రోక్తమగు తైలనూనె.



వెంట్రుకలు రాలిపోవుటను నివారించును - తైలను - మెదడును చల్లబరచి - వెంట్రుకల మొదళ్ళను గట్టిపరచును. శిరోజములకు అందమును కాంతిని కలిగించి సుగంధ పరిమళము కలసి మనసునకు సౌఖ్యమొసంగి తృప్తి పరచును—

ఓహో దిల్ బహార్ (రిజిస్టర్డు)



ఆకర్షణీయమును ప్రజానురంజకమునగు ఈ వాసనద్రవ్యమును వాడుకొని మీరు మీ సహవాసును ఆనందము నొందుడు.

సువాసన నొసగుటయందు అసమానప్రఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీ వాసనద్రవ్యమును కొన్నిబొట్లు మీ చేరుమాలుపై చల్లుకొనినచో చుట్టుప్రక్కలనెల్ల ఘుమఘుమ మనో హరవాసనవెదజల్లుచునుండును.

శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.

AGENTS:- Anglo-Indian Drug & Chemical Co., BOMBAY, 2.

పాకిస్థాన్ జాబు ★★★

రష్యన్ సాహిత్యం విరివిగా అమ్ముడుపోతున్నది. కారణం?

లియాఖత్ ఆలీ మాస్కో యాత్రలో మహార్థం ఏదైనా కావచ్చుగాని, పాకిస్థాన్ యింతలో ఎఱ్ఱబారదని చెప్పున్నా!

జమీన్ రైతు ప్రత్యేక విలేఖరి

ఈనాడు మనం యే పత్రికలోనయినా కమ్యూనిస్టులనూ, ఏదో ఇతర పార్టీకి ఏదో ఒక దేశంలో ఒక సమావేశంలోనో ఒక మీటింగులోనో సంఘర్షణ జరిగినట్లు చదువుతున్నాం. కాని "జమీన్ రైతు" పాఠకులకు విభ్రమం గొల్పే విషయ మొకటుంది. ప్రతిరోజూ భారతదేశ పత్రికలలో కమ్యూనిస్టులనుగూర్చి ఏదో ఒక వార్త వింటూనే వుంటారు కానీ పాకిస్థానులో కమ్యూనిస్టుల సమాచారంఏమీ తెలియటంలేదు వారికి. ఎందుచేతనేం? పాకిస్థాను రష్యాదేశాన్ని, వారి కమ్యూనిజాన్ని బలపరుస్తున్నందువల్లనా? లేక బర్మా, చైనా యుగోస్లేవియా దేశాలవలె పాకిస్థానూ ఎఱ్ఱ రంగు పూసుకోలేదా? ఏమిటీ విచిత్రం? మన భారతదేశ పత్రికల్లో, ప్రతి దినమూ కమ్యూనిస్టులపై పోలీసుల కాల్పులనీ, కమ్యూనిస్టులు ఏదో పోలీసు స్టేషనుపై దండెత్తారనీ, లేదా కాంగ్రెస్ వాలంటీర్లకూ కమ్యూనిస్టులకూ పోట్లాట జరిగిందనీ, ఇలా ఏదో ఒకటి చదువుతూనే వున్నాం. మరి పాకిస్థాను మాట ఏమిటి?

ప్రారంభంలో పాకిస్థానుకు కమ్యూనిస్టుల బాధ అంతగా లేకపోయినా ప్రభుత్వం వాటి ప్రమాదం గుర్తించి అందరినీ అణిచిపెట్టింది. కమ్యూనిస్టునాయకులూ, వారి సానుభూతిపరులూ అందరూ జైలుకంబాల వెనుక తోయబడ్డారు. అందుకే పాకిస్థానులో సమ్మె ఏదీ జరిగినట్లువినం. ఒకవేళ ఏదో ఒక పెద్ద సాపులోనో, ఒక ఫ్యాక్టరీలోనో సమ్మె జరిగినా దాని కబురు బయటకు పొక్కకుండా పాతిపెట్టేస్తారు. సుత్తీ కొడవలి హత్తిన అరుణపతాకం అరుదుగానైనా అగుపించదు. పాకిస్థాను ప్రధాన పట్టణమైన కరాచీలో ఒక మూల పాకిస్థాను సోషలిస్టుపార్టీ వారి చిన్న కార్యాలయం ఒకటుంటుంది. ఉత్త[illegible] వుందని గట్టిగా చెప్పుతున్నా. వాళ్ళగదిలో ఒకమూల చేరి ప్రతి వారం సోషలిస్టుపార్టీ సభ్యులు మీటింగుపెట్టుకుంటూరు. చాలామంది అభిమానులున్నా సి. ఐ. డీల పోరుకు భయపడి [illegible] మెదలరు. కాబట్టే వారి వారపు మీటింగుల్లో హాజరయ్యేవారిసంఖ్య బహుస్వల్పం. ఇతర చిన్న పార్టీల సంగతికూడా ఇంతే! పాకిస్థానులో పత్రికా లోకమంతా ప్రభుత్వ స్తోత్ర గీతాలనే పాడుతూంది. కొందరు ఎడిటర్లకు సోషలిస్టుపార్టీ భావాలున్నా, మనదేశంలోలాగే ధైర్యంతో తమ అభిప్రాయాలను వెల్లడించలేరు. ఎప్పుడైనా ఒక్కసారి స్వేచ్ఛగా సొంతభావాలను తెలిపినారా ఇంకేంలేదు. ఆపత్రికకు నిషేధం వెంటనే వచ్చేస్తుంది. ఎడిటరుకు అరెస్టు తప్పదు.

ఇక్కడజరిగే ప్రయివేటు మీటింగు లన్నింటిలోనూ చర్చింపబడుతుండే విషయం:—



మాస్కో యాత్రకు సిద్ధపడుతున్న పాకిస్థాన్ ప్రధాని లియాఖత్ అలీఖాన్

"అఖండ పాకిస్థాను ఎఱ్ఱపురుగుకుండా ఏంకి?" అనేదే! జర్నలిస్టుగా (కమ్యూనిస్టుగా గాదు) ఈ విషయాన్ని ప్రముఖులు చాల మందితో, పలుమార్లు చర్చించాను. క్లుప్తంగా ఇలా చెప్పారు. తూర్పుపాకిస్థానులో త్వరలోనే కమ్యూనిస్టులప్రాబల్యం ఎక్కువకావచ్చు. కాని పశ్చిమపాకిస్థానులో ఎంత లేదన్నా అయిదేండ్లకు గాని కమ్యూనిజాన్ని అర్థంచేసుకొనే కాలం రాదు. కారణాలు:—

(1) ముస్లింలు మతాభి బుద్ధికలవారు. వారికి దైవభీతివున్నది. కమ్యూనిస్టులు శుద్ధ నాస్తికులు.

(2) పాకిస్థాను పారిశ్రామికంగా అభివృద్ధికి రాలేదు. నిరక్షరాస్యత ఎక్కువ. ముఖ్యంగా వాయవ్య సరిహద్దు రాష్ట్రంలో అక్కడి పఠానులకు కమ్యూనిజం వచ్చేట్లు చెప్పడానికి కనీసం పదేండ్లయినాపట్టుంది. కమ్యూనిజంలో అల్లా లేదని పఠానులు తెలిసికొన్నారంటే కమ్యూనిస్టులను కాల్చి అవతలపారేస్తారు.

(3) తూర్పుపాకిస్థానులో పేదరికం ఎక్కువ. ప్రజానీకం విద్యాశూన్యులు. పేదరికం కమ్యూనిజాన్ని ఆకర్షిస్తుందిగదా! అందుకే అక్కడ కమ్యూనిస్టులకు అనుకూలం.

(4) కలకత్తా, బర్మాలనుంచి చాలమంది ఇండియా కమ్యూనిస్టులు పాకిస్థానులో చేరారు. వాళ్లనుగురించిన వార్తలన్నీ అణచివేయబడుతున్నా, తూర్పుపాకిస్థానులో కమ్యూనిస్టులు ధరేమనుకుగా పనిచేస్తున్నారు.

ట్రూమను మనప్రధాని నెహ్రూను అమెరికాకు రమ్మని అహ్వానించగానే స్టాలిన్ లియాఖత్ ఆలీని రష్యాకు పేరంటంపిలిచాడు. ఆయన

కొరకు 10 వ పేజీలో

★★ కళింగ జిల్లా అనండి!



శ్రీ యస్. సి. వి. నరసింహం

ఆరోజుల్లో మగధరాజ్యాలత బలవత్తరమైన సామ్రాజ్యం కళింగ. వారి రాజ్యరక్షణకు కళింగప్రజలు మూడుసంవత్సరాలు ధైర్యోత్సాహాలతో పోరు సలిపారని చరిత్రకారులు తెల్పుతారు. 1,50,000 మంది ఖైదీగాచింపబడ్డారని, లక్షమంది హతులయ్యారని, కరువు, అంటువ్యాధులవల్ల అనంతంగా చనిపోయ్యారనే విషాదగాథ అశోకుడే దుఃఖముతో తెల్పాడు. ఆదృశ్యం భయకంపితమైనది. అశోకుడు భరింపరాని దుఃఖముతో క్రుంగిపో

★ కొరకు 10 వ పేజీలో

★

మద్రాసుప్రభుత్వం యిప్పటి విశాఖజిల్లాను ఉత్తర, దక్షిణ విశాఖ జిల్లాలుగా విభజించ నిర్ణయించిందని కొంతకాలంక్రితం మద్రాసు పత్రికలలో చదివాను. శ్రీకాకుళం, యిచ్ఛాపురం మధ్య తాలూకాలను ఒక జిల్లాగాచేర్చి, దానికి ఉత్తరవిశాఖ జిల్లాఅని పేరుపెట్టాలని ప్రభుత్వం తలపోస్తున్నట్టుగూడా నాకు నమ్మకంగా తెలుస్తున్నది.

ఈ ఉత్తర విశాఖజిల్లాను కళింగజిల్లా అని నామకరణం చేయవలసిందిగా ఆంధ్రప్రజలకు, ముఖ్యంగా వుత్తరవిశాఖ జిల్లాలోని ఆంధ్రనాయకులకు నా సవినయ సలహా ఒకటుంది.


అశోకుని జీవితపథంలో పరిపూర్ణంగా మార్పు తెచ్చిన,, రక్తపాతంతోగూడిన కళింగయుద్ధం భారతదేశంలో ప్రతి చంటి బిడ్డకుగూడా తెలిసిందే. ఆ రోజుల్లో బలవత్తర రాజ్యంగావుండిన కళింగతప్ప - వుత్తర, మధ్య భారతదేశంతో గూడిన సామ్రాజ్యంఅశోకునికి సంక్రమించినదని, అతర్వాత కళింగనుగూడా అశోకుడు స్వాధీన పరచుకొన్నాడని చరిత్రకారులు చెప్పారు. తన 13 వ ఏట అశోకుడు [illegible] యుద్ధానికి తలపడ్డాడని - అది అతనిజీవితంలో తుదిపోరాటంగూడాఅని చెప్పబడింది. బంగాళాఖాతతీరంలో మహానందినుండి, గోదావరిమధ్యలో యిప్పుడు ఒరిస్సాఅని పిలువబడే కళింగ సామ్రాజ్యంపై అతను దండెత్తి దాన్ని జయించాడు.

అందమంతా యింటిలోనే ఇమిడి ఉన్న
ఎవరమ్మా తయారుచేసింది?



గుండాల వెంకటసుబ్బారెడ్డి అండ్ సన్సు
నగలవర్తకులు—నెల్లూరు

నేషనల్ లాడ్జి - నెల్లూరు
నెల్లూరులోనేగాదు ఆంధ్రదేశమందంతటా
పేరు బడసినది
★
భోజనము
ఫలహారము
కాఫీ
యీ మూటికి మా ప్రత్యేకతే వేరు
జి. వి. రమణారెడ్డి – ప్రొప్రయిటరు.



శాస్త్రీయమైన
భృంగామలకతైలం
కల్యాణాశ్రమము — నెల్లూరు

విటా ★ అశో[illegible]
స్త్రీ పాలిటి[illegible]
శ్వేత ప్రదర — [illegible]
బలహీనత మొదలగు [illegible] గొప్ప [illegible]
[illegible] సీసా రు 2—8—0
సి. ఆర్. గోపాల్ బ్రదర్సు ✻ ట్రంకురోడ్డు :: నెలూరు

విజయవాడలో మన ఆస్థానకవి చెళ్లపిళ్లవారికి ఘన సత్కార సంరంభం

అగస్టు 14 ఆదివారం నాడు చెన్నపట్టణంలో మద్రాసుప్రభుత్వం నియమించిన ఆస్థానకవులకు పదవీప్రదాన సత్కారోత్సవం జరిగినప్పుడు సంస్కృతకవి కృష్ణమూర్తిశాస్త్రిగారు, తమిళకవి రామలింగంపిళ్ళె, కన్నడకవి గోవిందపాయ్, మలయాళకవి వల్లథోల్ గార్లను ఆస్థానకవిపదప్రదాన చిహ్నాలనిచ్చి గౌరవించారు. ఆనాడు మన తెలుగు ఆస్థానకవిగారు అస్వస్థులైనందువల్ల వారికివ్వదలచిన చిహ్నాలను శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు స్వీకరించారు.

మన తెలుగు ఆస్థానకవి, కింకవీంద్ర ఘంటా పంచానన శతావధాని కళాప్రపూర్ణ బ్రహ్మశ్రీ చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారికి ఇప్పుడు 79 ఏండ్లు. వీరూ, తిరుపతి మహాకవి ఇద్దరూ కలిసి తిరుపతి వేంకటేశ్వరులుగా ఆంధ్రదేశంలో దేదీప్యమానంగా ప్రకాశించారు. దివాకర్ల తిరుపతి కవి దివి నలంకరించారు.

వేంకటశాస్త్రిగారి సన్మాన మహోత్సవం మహావైభవంతో మన విజయవాడ నగరంలో ఈ నెల 16, 17, 18 తేదీల్లో జరిగింది. ఆంధ్రుల చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖింపదగిన అద్వితీయమహోత్సవంగా ఈమహోత్సవం వెలుగులు కురిసింది.

ఆంధ్రభాషాసమితివారిచే ఏర్పాటుచేయబడిన ఉత్సాహపూరితమైన యీఉత్సవం మొదటిదినాన (16 తేదీ) ఆంధ్ర చిత్రకళాప్రదర్శనం జరిగింది. ఈ అపూర్వప్రదర్శన నిర్వాహకులు, అడవి బాపిరాజు, తాండవ కృష్ణగారలు. పలువురాధుని కాంధ్ర చిత్రకారులచే విరచించబడిన చిత్రాలేగాక, కార్వేటినగర ప్రాచీనచిత్రాలనుకూడా తెప్పించి చిత్రోత్సవం జరిపినారు. ఈ విశిష్ట సమగ్ర చిత్రకళాప్రదర్శనానికి మద్రాసుకౌన్సిలధ్యక్షుడు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారు అధ్యక్షతవహించారు. శ్రీ తోంగి వెంకటరామమూర్తిగారు ప్రారంభోత్సవం జరిపారు. శిల్ప, సంగీత కవిత్వము లాదిగాగల లలితకళలయందు ఆంధ్రుల ఔన్నత్యాన్ని అభివర్ణించారు రామమూర్తిగారు. "వెంకటశాస్త్రిగారు ప్రాచీన నవ్య కవితలమధ్య బంగారువారధి వంటివారు. ఆంధ్రజాతి కవితామూర్తియైన వీరిని ఆంధ్రుల కవిగా ఎన్నుకోటంలో మద్రాసు ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందింది. అన్నింటిలోకి తెల్గు కవిత్వం అతివిశిష్టమైన చైతన్యాన్ని చేకూర్చుకున్న జాడలు కనిపిస్తున్నాయి. క్రొత్తఆవేశం అందులో తొంగిచూస్తున్నది—" అన్నారు రామమూర్తిగారు. ఈనాటిసాయంకాలం ఆంధ్రపత్రికా గ్రంథప్రదర్శనానికి శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు ప్రారంభోత్సవం చేశారు.

17 తేది సన్మానమహోత్సవం జరిగింది. కవి పండిత మహాసభామంటపమునకు ఈనాటిఉదయం వేంకటశాస్త్రిగారు విచ్చేసిరి. లేచినడవలేని స్థితియందున్నందువలన శ్రీ శాస్త్రిగారిని కుర్చీలో కూర్చుండబెట్టి సభకు తీసుకొనివచ్చారు. సభావేదికమీద ప్రత్యేక భద్రాసనముమీద కూర్చొనబెట్టారు. ముసలివారైనా శాస్త్రిగారి ముఖమందు ఉల్లాసం వెల్లివిరుస్తూంది. మహాసభ గాంధీహైస్కూలు ఆవరణలో వేయబడిన బ్రహ్మాండమైన పందిరిలోజరిగినది. సభావేదిక, సభామంటపములను అడవి బాపిరాజుగారు అతిసుందరముగా ప్రాచీన కళాశోభితంగా అలంకరించారు. సభకు దాదాపు 6 వేలకుపైగా వచ్చారు. ఉదయం 9 గంటలకు పిచ్చి హరిసోదరుల నాగస్వర వాద్యములతో సభ ప్రారంభమైంది. విజయవాడ సోదరీమణులు సీత అనసూయలు కర్పూర హారాజనములిచ్చి మంగళ గీతము పాడారు. శాస్త్రి గారు రాజ లాంఛనాలతో సభకు వచ్చుచుండగా వారి బిరుదాల ఎన్నిటినో కాటూరి వేంకటేశ్వరరావు పలుకుచుండ సభ్యులందరూలేచి బహుపరాక్ లు చెప్పారు. శాస్త్రిగారికై పుష్పవర్షము కురిపించబడింది. వేదమంత్రోచ్చారణం జరిగింది.



సన్మానసభకు కట్టమంచి రామలింగారెడ్డిగారు అధ్యక్షతవహించారు. అధ్యక్షోపన్యాసములో రెడ్డిగారు శాస్త్రిగారి సాహిత్యసేవను వినుతించారు. శాస్త్రి గారి జీవితవిశేషాలను వర్ణించుతూ "వంగ్ర్రనికి నక్షత్రములవలె తిరుపతి వేంకటకవుల దిగ్విజయము శ్రీనాథుని దిగ్విజయముతో పోల్చదగినది" అన్నారు. వారు రచించిన కావ్యాదుల గొప్పదనాన్ని కొనియాడారు. ప్రభుత్వంవారు చేయుచున్న సత్కారము యుక్తమైనదని తెలిపారు.

తరువాత మద్రాస్ ప్రధాని కుమారస్వామిరాజా హర్షధ్వానాలమధ్య లేచి, ఆస్థాన కవి బిరుదమును, పతకమును, శాల్వను, పతకాన్ని శాస్త్రిగారికి సమర్పించారు. వెయ్యిరూపాయల చెక్కునుకూడా చేతికిచ్చారు. తమ ఉపన్యాసంలో కుమారస్వామిరాజాగారు, తాము చిరకాలము నుండి తమిళదేశమునందు నివసించుచున్న తెలుగువాడననియు తాము మాటాడునది గర్భితముభాషయనియు. దానికి నిదర్శనము వారు తమిళలిపిలో వ్రాసినదానిని తెలుగు ధ్వనులతో చదవడమేనని చెప్పారు. ప్రధానిగారు తెలుగుభాషను పొగడుతూ ఆంధ్ర సారస్వతాభివృద్ధికి దక్షిణాదిలో అపార సంపదున్నదనీ, తంజావూరు సరస్వతీ మహల్ లోని పురాతన తాళపత్ర గ్రంథాలను సంస్కరించి ప్రచురించి ఆంధ్రులో కానికి అందజేయుటకు ఆంధ్ర విశ్వవిద్యాలయం కృషిచేయవలసి యున్నదని పలికారు. శాస్త్రిగారినిగూర్చి చెప్పుచు "శాస్త్రిగారు తాము రచించిన కృతుల మూలముగా సంఘసంస్కృతి, ఆలయ ప్రవేశం, హరిజనాభ్యుదయం- మొదలైనవిషయాలలో గొప్పసేవ చేసియున్నారు. వారిని గౌరవించటంవల్ల మన భాషనుకూడా గౌరవిస్తున్నామని" పలికారు.

"స్వదేశ పరిపాలనలో మనము మనజాతీయ భాషలకు ప్రాముఖ్యత యివ్వవలసియున్నది. మన రాజధానిలోని ఒక్కొక్క ప్రాంతీయ భాషకు ఒక ఆస్థాన కవిని నియమించాం. ఆస్థానములనే రూపుమాపుచున్న ప్రజాప్రభుత్వంలో ఆస్థాన కవులను క్రొత్తగా లేవదీయడం విచిత్రంగా కనిపించవచ్చు. కానీ మన కవులను ఆదరించే ఆస్థానము ప్రజాప్రభుత్వమే. వారిని సత్కరించే ఆస్థి ప్రజల ఆదరణే" అని సమర్థించారు కుమార స్వామి రాజావారు—

వీరి సన్మానం జరిగిన తర్వాత వివిధ సంఘముల యొక్క అభినందన పత్రాల సమర్పణ జరిగింది. వీరిలో నవ్యసాహిత్యపరిషత్తు, మునిసిపల్ సంఘాలువున్నవి.

పిమ్మట వెంకటశాస్త్రిగారిచేత ఉత్తమ రచనలకు,— కవిత్వములో గడియారం వేంకటశేష శాస్త్రిగారికి, సాహిత్యవిమర్శకు జమ్మలమడక మాధవరామశర్మ, నిడదవోలు వెంకటరావుగార్లకు బాలవాఙ్మయానికి, డా॥ సీతాపతి, బాపినీడు గార్లకు, దేశచరిత్రలకు మల్లంపల్లి సోమశేఖర శర్మగారికి, వ్యవసాయమున గోటేటి జోగిరాజుగారికి, ఆరోగ్యవిషయమున డా॥ గుర్లపల్లి నారాయణమూర్తిగారికి బహుమతులివ్వబడినవి.

మద్రాసు కౌన్సిల్ అధ్యక్షుడు రామకృష్ణరాజుగారు, ద్వారం వెంకటస్వామి నాయుడుగారి సన్మానసంఘము తరఫున వారిపేర ఆంధ్రా యూనివర్సిటీ స్కాలర్ షిప్పు ఏర్పర్చటానికి రు. 1500- లు యిచ్చారు.

సంస్కృత ఆస్థానకవి కృష్ణమూర్తిగారు శ్రీ విమలానంద స్వామిగారు వేంకటశాస్త్రి గారిని ఆశీర్వదించారు.

శాస్త్రిగారు ఆశువుగా పద్యాలతో సమాధానం చెప్పిన పిమ్మట సభ ముగిసింది

—8 కాలమ్ 8 చూడుడు

ఆసేతు హిమాచల పర్యంతం

రాజ్యాంగ పరిషత్తు

మనదేశాన్ని "భారత్" అని పిలవవలసినట్లు పరిషత్తులో తీర్మానించబడింది. మన రాజభాష హిందీ లిపి, దేవనాగరి. అంకెలు అంతర్జాతీయంగా వాడుకలోవున్న మన అంకెలే. రాజభాష హిందీయేనని నిర్ణయంజరిగినా, ఇంగ్లీషు మరి 15 ఏండ్లవరకూ వుండనేవుంటుంది. ఈ 15 సంవత్సరాలకాలంలోనూ ప్రభుత్వ వ్యవహారాలన్నీ ఇంగ్లీషులోనే జరుగుతాయి. కానీ ఈ గడువులో హిందీనికూడా ఉపయోగపెట్టడానికి ప్రెసిడెంటు అనుమతించవచ్చు. 15 ఏండ్ల తరువాత మరలా ఇంగ్లీషు భాష, హిందీ అంకెలనుగూర్చి పార్లమెంటు వేరేశాసనం చేస్తుంది. క్రొత్తరాజ్యాంగం వచ్చిన 5 ఏండ్ల పిమ్మట ఒక కమిటీని నియమించి క్రమేణా హిందీ భాషను ప్రవేశపెట్టి ఇంగ్లీషును పరిమితం చేయటానికి వుండేవీలునుగూర్చి విచారణ జరుపుతారు. ఈ తీర్మానంలో కనిపించే లిమాపా ఏమిటంటే, "హిందీ రాజభాష" అంటూనే మరి 15 ఏండ్లవరకు ప్రభుత్వ వ్యవహారాలన్నిటికీ, సుప్రీంకోర్టు, హైకోర్టు వ్యవహారాలకూ ఇంగ్లీషే ఉపయోగిస్తామని అంటే మన రాజభాష హిందీయనా, ఇంగ్లీషనా?

కానీ ఈతీర్మానంలో ఒక ఘనత లేకపోలేదు. అదీ ఏమనగా, అన్ని రాష్ట్రాల ప్రజలనూ అన్ని భాషలవారిని సంతృప్తిపరచడానికి చేయబడ్డ ప్రయత్నం. కానీ ఒక ధర్మసంకటం—క్రమంగా హిందీ ప్రవేశపెట్టడం జరుగుతుందంటే అర్థం; మనబోటివాళ్లు, మాతృభాషనూ, హిందీనీ, ఇంగ్లీషునూకూడా అభ్యసించాలన్నమాట. కాబట్టి భాషాసమస్య పరిష్కారమైందా అంటే లేదనే చెప్పవలసివుంటుంది. సజీవ ప్రజలభాషే రాజభాషగా ఏర్పడేసుదినం ఉదయించిననాడే భాషా సమస్య పరిష్కారం కాగలదు.

రాజ్యాంగ చట్టమును సవరించుటకు కొన్ని నిబంధనలనుకూడా నిర్ణయించారు. గ్రాంట్లు ఆర్థిక అంశాలు, క్రొత్తరాజ్యాలసృష్టి, ఉన్న రాష్ట్రాల పునర్విభజన—ఇత్యాదు లన్నిటినీ మామూలు మెజారిటీతోనూ. మూడవతరగతికి చెందిన- అధ్యక్షుని ఎన్నుకోటం, రాష్ట్రాల అధికారం, సంస్థానాలకు పార్లమెంటులో ప్రాతినిధ్యం వగైరాల నన్నిటినీ ప్రస్తుతపు రాష్ట్రాలు సంస్థానాలలో సగంమందికి పైగానూ, ఇతర రెండవతరగతి అంశాలను 2/3 మెజారిటీతోనూ సవరించవచ్చునని నిబంధనచేయబడింది.

మరొక ముఖ్యమైన తీర్మానంప్రకారం, ఏ పౌరునిగానీ దేనికైందీ చెప్పకుండా ఎరస్టుచేయకూడదు. వకీల్లతో సంప్రదించడానికి అతనికి అవకాశం కల్గచేయవలె. అరెస్టయిన 24 గంటలలో అతనిని మేజస్ట్రేటువద్దకు తీసుకువెళ్ళాలి. ఆకాలం దాటిపోయిన తర్వాత మేజస్ట్రేటు ఆధారిటీ (ఆజ్ఞ) లేకుండా నిర్బంధంలో పెట్టకూడదు.

—8 కాలమ్ 8 చూడుడు

శతావధాని, కవికుల గురువు, రాయప్రోలు వారికి అంతకు ముందరి అంతస్తుకూ వూలవంతెన నిర్మించిన కళాస్రష్టయని చెళ్లపిళ్ల శాస్త్రులుగారిని వేనోళ్ల పొగడి సన్మానించినారుగాని, కుశాగ్రబుద్ధి అయిన కట్టమంచి వారికైతేం, ప్రజారాజ్యంలో ప్రజచే ప్రజాప్రభుత్వంద్వారా సన్మానం పొందిన మహామహుని విశిష్టత క్షణం - ప్రజాసాహిత్య దృష్ట్యా- గోచరంకాలేదు.

గురజాడవారు, ఉన్నవవారు, మాకు తెలిసినంతలో ప్రథములు; గిడుగుసిడుగువారు ద్వితీయులు; తృతీయులై వరుసన, పోకడలో ఆగ్నేయులై శిష్ట వ్యావహారానికి వన్నె తెచ్చిన ఘనుడు చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి.

దేశ భాషలలోన తెలుగులెస్స! నిలేనేమి, పామరులకు దూరమై, పండితుల గోష్ఠికి మాత్రము పనికివచ్చే భాషగా తెలుగువుండిపోతే, సంస్కృతం అనుభవించిన దశనే తెలుగూ అనుభవించేది. శిష్ట వ్యావహారికవాదుల పుణ్యమాయని, వేమన, సుమతి శతకముల పుణ్యమాయని, పెద్దబాలశిక్ష పుణ్యమాయని, పోతన పుణ్యమాయని, మల్లీమాట్లాడితే చలంగారి పుణ్యమాయని, తెలుగు ప్రజలలో సజీవంగావుంది. ధన్యోస్మి!

నేటి నీ బుర్రకథలు, లేబర్ కాలేజీలు' హరిజనుల తాత్విక, ఆర్థిక సంకటముల సర్వస్వం, దాదాపు ముఫయి సంవత్సరాలకు పూర్వం, గ్రహించి, అనాగరిక విధాతయై వర్ధిల్లిన ఆ "మాలపల్లె" రచయితను ఆంధ్రావని సగర్వంగా సన్మానించి కృతార్థ గాగల రోజు కూడా ఆసన్నమైనదని ఆశించవచ్చునా?

—దండి జగన్నాథం



హరిజన సేవ

సీతారాంపురం:- గత 30 తేది హరిజనోద్ధరణ కార్యక్రమం తాలూకా హరిజనసేవా సంఘం వారి ఆధ్వర్యమున జరిగింది. గ్రామంలో ఊరేగింపు. హాషిం అలీగారధ్యక్షత సభ జరిగింది. అంబటి చెన్నయ్య, నందిగుంట సుబ్బారెడ్డి, పల్లకొండ వెంకయ్యగారలు హరిజనులకు ప్రభుత్వం చేసే సహాయాన్ని వివరించారు. —బి. వి.

* * *


రాజవోలు:- హరిజన దినోత్సవం అత్యంత వైభవముగా ఆరోజు వెంకట్రామయ్యగారధ్యక్షతన జరిగింది. గ్రామంలోని రెండు రామమందిరాలలో హరిజనులకు ప్రవేశమిప్పించారు. హరిజన పరుపల గూర్చి ముంగమూరు వెంకురెడ్డి, బి. ఏ. బి. గారుపన్యసించిరి. హరిజనవాడలో గృహములు శుభ్రముగా వుంచుకొన్నందుకు యిద్దరు హరిజన గృహిణులకు రెండు చీరలు బహూకరించబడెను. —చిట్టమూరు రామిరెడ్డి

* * *

సిరిపురం:- గత 20 తేది హరిజనాభ్యుదయ సంఘం అక్కంపూడి సుబ్బారాయుడుగారధ్యక్షతన స్థాపించబడినది. 30 తేది హరిజనోత్సవం, హైస్కూలు యాజమాన్యాన వైభవంగా జరిపారు. హరిజనాభ్యుదయానికి సవర్ణులు త్రికరణ శుద్ధిగా తోడ్పడవలసిన ఆవశ్యకతను పరిధానోపాధ్యాయుడు గోపాలరావుగారు సభలో నొక్కి చెప్పారు. —బి.వి.

* * *


ఇనమడుగు:- హరిజనాభ్యుదయ దినోత్సవంనాడు, హరిజనవాడలో జరిగిన బహిరంగ సభలో హరిజనులకు కాంగ్రెస్ చేస్తున్న సేవను గూర్చి బోర్డుపాఠశాల పరిధానోపాధ్యాయుడు



శాస్త్రయుక్తమైన చికిత్స

ఉబ్బసపురోగము చిటికలతోనూ మంత్రములతోనూ తదితర విధములైన ఔషధములతోనూ అప్పటికప్పుడు తగ్గినట్లు కనిపించినా ఈ మందులవలన అది దీర్ఘరోగముగా మారుట తప్ప ఏమియు లాభము లేదు.

పురోహిత శ్వాసహరి అనేక సంవత్సరములుగా వైద్య శాస్త్రమునకు తెలిసినదే ఉబ్బసమునకు సరియైన శాస్త్రయుక్తమైన మందు యిదే అని అందరికీ తెలిసినదే. చక్కగా జీర్ణం అవుతుంది. క్రమక్రమంగా ఆరోగ్యం చేకూరుతుంది. ఊపిరితిత్తులు బలపడుతవి. ఉబ్బసం శాశ్వతంగ నివారణ మగును మంచి కెమిస్టు లందరివద్ద 3. 6. 12. డా॥ ల సీసాలలో రు. 3/8. రు. 6/- 10/- లకు దొరకును. లేదా డాక్టర్ పురోహిత్ ఫార్మసీ కొల్హాపూర్, యస్. యమ్. సి. గారికి వ్రాయుడు



పురోహిత శ్వాసహరి

స్టాకిస్టులు: బి. ఆర్. గోపాల్ బ్రదర్సు. నెల్లూరు.

శ్రీ వి. సుబ్రహ్మణ్యంగారు ముచ్చటించిరి —బి. వి.

* * *

జలదంకి:- 30 తేది హరిజనదేవాలయ ప్రవేశము మొదలగు హరిజనాభ్యుదయ కార్యక్రమం జరిగింది. కెల్లూరు మలయప్పరెడ్డి, కావలి జిల్లామున్సిఫ్ వెంకటనరావు ప్రభృతులు యీ కార్యక్రమంలో పాల్గొనిరి. —రేవూరు శ్రీనివాసరావు

❋

విమోచనం

బొగ్గోలు:- పన్నూరు గోపాలరెడ్డి జిల్లా బోగోలులో 7 తేది జమీన్ రైతుల విమోచన దినోత్సవం గ్రామయువజన కాంగ్రెస్ అధ్యక్షతన జరిగింది. ఉత్సవానంతరం, పాదయాత్ర బి. యస్. శంకరం గారధ్యక్షతన సభజరిగింది. జమీన్ దారీల పుట్టుపూర్వోత్తరాలు, జమీన్‌దార్లు చేయు దురాగతాలనూర్చి ఎం. ఏ. నరసింహాచార్యులు మొదలగు వారు చేసిన ఉపన్యాసించిరి. సంతోష చిహ్నంగా పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టబడెను. —బి. వి.

* * *

మెట్టియాపుట్టి:- 7 తేది గుర్రం రాఘవన్న రెడ్డిగారధ్యక్షతన జరిగినసభలో జమీన్‌దారీల స్వాధీన పరచుకొంటున్నందుకు తమసంతోషాన్ని వెలిబుచ్చా, పర్లాకిమిడిని స్వాధీనపరచుకోనందుకు తమవిచారాన్ని తెలియజేస్తూ, మరి దఫా ఆలస్యం లేకుండా పర్లాకిమిడిని స్వాధీనపరచుకోవలెనని గట్టిగా కోరుతూ తీర్మానించారు. —బి. వి.

❋

ఇవీ - అవీ

కోటవిద్యార్థుల ఆదర్శకృషి

జిల్లాబోర్డు ఎన్నికలలో హైస్కూలువిద్యార్థి విద్యార్థినులు అమోఘంగా కృషి చేసి కాంగ్రెస్ విజయానికి తోడ్పడ్డారు. వీరు భావిలో గొప్ప కార్యదక్షులైన పరిపాలకులుగా కావాలని యాశిస్తాను. —యం ఎస్. మణ్యం.

* * *

కోహూరుటౌనులో కాంగ్రెస్ ప్రత్యర్థికే ఎక్కువఓట్లు!

జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి కాశీయ్యకంటే, స్వతంత్రఅభ్యర్థి శంకరయ్యకు దాదాపు 170 ఓట్లు ఎక్కువవచ్చాయి. దీనికి ఖాదీకార్మికులు, గోపాలయ్యలాంటి పోషకులు ఉండి ఇలా నామోషీ కాదా?

* * *

పార్లపల్లి (రాపూరు తా॥) స్కూలు

400 మంది చదువుకొంటున్నస్కూలు హైస్కూలుకు నిర్ణయం కాలేదు. ఎందుకని ఎత్తేశారు. కారణం మాకెట్టి గారికే తెలియాలి! 400 జనాభావున్న మా గ్రామంలో అక్షరమొచ్చినవారు 9 మంది మాత్రమే! మాకెట్టి ఏవేవో అభివృద్ధికార్యాలు చేశామంటారే దానికి నిదర్శనం యిదేకాబోలు! ప్రభుత్వం వెంటనే ఒకస్కూలునుస్థాపించి విద్యాభిక్షపెట్టాల్సింది. —ఒకరైతు.

* * *

కొచ్చెర్ల కోటలో గజదొంగల అరెస్టు

తంగిరాలపల్లి హోటళ్ళలో మాగ్రామస్థులు షేక్ వలీసాహెబు, (అందమూరుకు వెళ్ళవచ్చిన గజదొంగ) షేక్ అక్బరుసాహెబ్, షేక్ మదారుసాహెబులనుమార్కాపురం పోలీసు పట్టుకున్నరు. పోలీసు సర్కిల్, సబ్ఇన్స్పెక్టరు మహమ్మదీయులైనా మత పక్షపాతం చూపక గజదొంగలను పట్టుకొని ప్రజలను భయవిముక్తులను చేసినందుకు వారికి నా అభినందనలు. —అంజనేయులు

* * *

రాయపురం న్యూస్

కిరోసిన్ సీసా రూ 0—4—6 కు అమ్ముతున్నాడని పాతడీలర్ను తీసేసి కొత్త డీలర్ను పెడితే ఆయనా అంతకే అమ్ముతున్నాడు. ప్రభుత్వం ఏంచేస్తుంది?

* * *

మాగ్రామంలో ఒకాయన వెంకటగిరి జమీన్‌దారువద్ద ప్రీమియం చెల్లించి గ్రామకంఠస్థ

—కొరవ 8 వ పేజీలో

నెల్లూరు గుబ్బలట్లు

—విమర్శకుడు—

అధికారపర్గం

నెల్లూరు సబ్ మేజస్ట్రేటుగా వుండిన ఎడ్వర్డ్ గారిని వెంకటగిరి ఎస్టేటు మేనేజరు ఆఫీసులో ఒకవుద్యోగిగా మారుస్తూ వారికిబదులు గుంటూరు సుబ్బరామయ్య గారిని నెల్లూరుకు నియమించిరి. ఈమార్పుకు ప్రజలపక్షమున ధన్యవాదాలు తెలియజేస్తున్నాము—

ఎరువులు

ప్రభుత్వం సగము ధరకు ఎరువులిస్తానన్నది. నెల్లూరు డెమాన్‌స్ట్రేటరు ఎరువులకనిపోతే గత సం॥ము తాలూకా 2555 నెంబరు ధాన్యం పుట్టి 1 కి॥ రు 240 వంతున కొంటే ఎరువులిస్తానన్నాడని లింగమాపూరుల అంటున్నారు. అదును పోయిన తర్వాత ఈనాడు వారి విత్తనాలు కొనమంటే బోలెడుధరకు ఎవరు కొంటారయ్యా? అసలు ఎందుకు కొనవలె? ఒకవేళ కొంటేమాత్రం గత సం॥ముధాన్యంవిత్తనాలకు మొలకవస్తుందా? కాంగ్రెస్ ప్రభుత్వంముయొక్క పరువు తీయటానికి ఏలాటి ఉద్యోగులు దాపరమైనారయ్యా!

* * *

నెల్లూరుతా వ్యవసాయశాఖ కారి సంజాయిషీ చెప్పవలసి, అతను లోపలవున్నాడేదని గుమాస్తాలు చెప్తున్నారనీ, పెద్దరైతు పిరికాం శేషారెడ్డిగారి ఫిర్యాదు.

ప్రజలతో ఎట్లాసహకరించాలె అనే విషయాన్ని గూర్చి యిట్టాటి వారికి శిక్షణనిస్తే బాగుంటుందేమో?

కొత్త సంత

కొవ్వూరుఫిర్కా వారవుసంత వెంకటాచల సత్రంలో 1.9.49 తేదిన జిల్లాకలెక్టరుగారి వలన ప్రారంభోత్సవం జరిగింది.

ఈ సంత ప్రతిగురువారం జరుగును జరిపించుటకు ఏర్పాట్లు చేయబడినవి. ఇందులో చిల్లర సామానులు, కూరగాయలు, గుడ్డలు, వ్యవసాయ పనిముట్లు, యరువులు, వెంకట్రామాఅండ్ కో వారి పల్లెటూళ్లకు ఉపకరించు పుస్తకాలు, పశు

—కొరవ 8-వ పేజీలో

న్యూ ఇండియా

అష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

హెడాఫీసు - బొంబాయి.

★

హిందూదేశములో అగ్రస్థానమందున్న భీమాసంస్థ.

జీవిత—అగ్ని—నౌకా—ప్రమాద భీమా వ్యాపారాలు నిర్వహిస్తారు.

అధ్యక్షులు: ఎ. డి. షరాఫ్‌గారు.

ఉపాధ్యక్షులు: జె. ఆర్. డి. టాటాగారు

చందాల మూలధనం రు. 3,56,05,275

చెల్లించిన మూలధనం రు. 71,21,055

భీమా చేయువారికిగాని, ఏజంట్లుగా పనిచేయువారికిగాని ఉత్తమమైన స్వదేశీ భీమాసంస్థ.

❋

కె. గణపతి, మేనేజరు-మద్రాసుశాఖ, 4, వ ఫస్టులైన్ బీచ్ మద్రాసు 1.

వై. వి. రెడ్డి, కార్యదర్శి-ఆంధ్రశాఖ, గవర్నరుపేట విజయవాడ.

నెల్లూరు ఆఫీసు — సుబేదారుపేట రోడ్డులో

జమీన్‌రైతు

విరోధి ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి
23—9—1949 : : శుక్రవారం

రూపాయి విలువ తగ్గింపు

★

రూపాయి విలువ తగ్గించారు. బ్రిటిష్ పౌండు విలువను తగ్గించినందువల్ల భారత ప్రభుత్వం యీచర్య తీసుకోవలసి వచ్చింది. ప్రధాని పండిత జవహర్లాల్ నెహ్రూ చెప్పిన దాన్నిబట్టి స్టెర్లింగు ప్రాంతంలో మనవ్యాపారం దెబ్బతినకుండా చేయుటకు రూపాయి విలువ తగ్గించవలసి వచ్చిందని మనం తెలుసుకోవలసివుంది.

ఈ విలువ తగ్గింపువల్ల ప్రజల నిత్య జీవిత వ్యవహారాలకు సంబంధించినంతవరకు ఎలాటిమార్పు వుండదు. దీనివల్ల వస్తువులధరలు పెరగవలసిన అవసరంగాని, జీవనప్రమాణం పెరగగలస్థితి గానిలేదు. ఆహారపదార్థాలు, బట్ట, కిరోసిన్ మొదలగువస్తువుల ధరలు పెరగవు. ఒకవ్యక్తి వద్దవున్న నిల్వధనంగాని, బ్యాంకినిల్వలలో ఏమాత్రము తగ్గకుండవు. దీనివల్ల ధరలుతగ్గింపుకు అవకాశం లేకుండాపోదు. ఉత్పత్తిని పెంచి, ధరలుతగ్గించుటకు కృషిచేయవలసియుండ ప్రయత్నంచేస్తాము. ఇవి ప్రభుత్వం తరఫున ప్రజలకు భారతప్రధాని యిచ్చినహామీలు. ఏ వస్తువులకుగాని యిప్పుడు చెల్లించేధరకంటె ఒక్కదమ్మిడీకూడా ఎక్కువ చెల్లించవద్దని ప్రధాని ప్రజలను హెచ్చరించాడు. పాత వస్తువులధరలు పెంచడంగాని, ముందు మంచి ధరలు రాగలవని నిల్వవుంచడం చేసేవారిని [illegible] కిందపడుకుంటుందని నెహ్రూ హెచ్చరిక చేశాడు.

ఈ విలువ తగ్గింపువల్ల మనకు కలుగగల నష్టాలు డాలర్ ప్రాంతాలకు అమెరికా, కెనడా మొదలగు దేశాలనుండి దిగుమతి చేసుకొనే ఆహార పదార్థాలు, యంత్రాలు, ట్రాక్టర్లు మొదలగు వాటన్నిటి ధర మాటికి 30% పెరిగి పోతుంది. మన స్టెర్లింగునిల్వలు డాలర్ మారకంలో మాటికి 30% వంతు తగ్గిపోతుంది;

ఈ విలువ తగ్గించకపోయినట్లయితే యంత్రాలకుగాని, మరేదైనా సరకుకు డాలర్ ప్రాంతంలో అడ్డ పడ్డ భారతీయ వ్యాపారస్థులకు పెద్ద దెబ్బ తగులుతుంది. క్రొత్త పరిశ్రమలను స్థాపించు కోడం, ప్రాజెక్టులు నిర్మించుకోడం దుస్తరమౌతుంది.

కాని ప్రధాని యిచ్చిన హామీలో డాలర్ ప్రాంతంనుండి దిగుమతిచేసుకొనే యంత్రాలు యితర పరికరాలను స్టెర్లింగుప్రాంతంనుండి దిగుమతిచేసుకొనుటకు ప్రయత్నం చేయాలనున్నారు. కాని యిది అంత వుపయోగకరంగా, ఆచరణసాధ్యంగా వుంటుందా అనేదికూడా ఆలోచించవలసిన ప్రశ్నే.

దీనికితోడు పాకిస్థాన్ ప్రభుత్వం తనరూపాయి విలువను తగ్గించలేదు. దీనివల్ల మనకు చాలా నష్టంకలుగుతుంది. మనకు కావలసిన ముడి జనపనారంతా పాకిస్థాన్‌నుండి దిగుమతిచేసుకోవలసివుంది. అందువల్ల దీనికి మనం యిది వరకటికంటె ఎక్కువమూల్యం చెల్లించుకోవలసివుంటుంది.

ఏమైనా దీనివల్ల మనకు నష్టమేగాని లాభం కనపడడంలేదు. ధరలు పెరగకుండా ప్రభుత్వం ఒక అడ్డు వెన్నుగూడా ప్రకటించింది. ప్రస్తుతానికి ధరలు పెరగకుండానైనా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తే, తర్వాత పరిణామాలు తర్వాత.

నెల్లూరు జిల్లాబోర్డు ఎన్నికలు

మా రాజకీయ విజ్ఞాని ★

జిల్లాబోర్డు ఎన్నికలు పూర్తిఅయినవి. ఇందులో జరిగిన కాంగ్రెసు వాదాలనుబట్టి యీ చిన్న చిన్న ఎన్నికలలోనైనా కాంగ్రెసు తలమాన్యమంటే చెడగొట్టుకొని అనే అభిప్రాయము కలిగినది.

కాంగ్రెసు పేరుపెట్టుకొన్న వ్యక్తులే బాహాటముగా, బహిరంగముగా స్వతంత్ర అభ్యర్థులకు సహాయపడడం, కాంగ్రెసు అభ్యర్థులను ఓడించుటకు యితర అభ్యర్థులతో లాలూచీపడడం, కాంగ్రెసు పేరుతో నలుగురికి తెలిసి ప్రాధాన్యతవహించిన స్వార్థపరులైన వ్యక్తులే తప్పుడుదారులు త్రొక్కడం, ఎన్నో చేష్టలు జరిగినవి. కాంగ్రెసు పేరుపెట్టుకొని యింకా ప్రజలలోకి ఎట్లాపోతా అనిపిస్తూవున్నది.

ఇంతవరకు కాంగ్రెసుయందు దర్జాచేసుకొంటూవచ్చిన వ్యక్తులే యీ బోర్డుఎన్నికలలో కాంగ్రెసును కించపరచి భ్రష్టుపట్టించారు. మన దక్షిణ పాంతవు అధ్యక్షులతో ఇదివరకువున్నంత గౌరవము లేకుండా చేశారని తెలియవచ్చుచున్నది. కొన్ని చోట్ల జిల్లాకాంగ్రెసు ఎన్నికలలో యీ ఎన్నికలవలన కాంగ్రెసుకు దెబ్బతగులుతుందేమో అనే భయముకూడా ఏర్పడినది.

అయితే కాంగ్రెసు ఆత్మపరిక్ష చేసుకొని ఇక ముందు జాగ్రత్తపడవలసిఉన్నది. ఇక వుపేక్షించడానికి అనుకోవద్దు. ఆవిధముగా మాత్రమే కాంగ్రెసు బలపడడానికి, తప్పులు దిద్దుకోడానికి యీ ఎన్నిక వుపకరించిందని భావించవచ్చు.

జిల్లా కాంగ్రెసుకమిటీ ధరఖాస్తులు వచ్చిన వ్యక్తులనుండే యేరుకుందామనే ధోరణిలోవుండిపోయింది. అట్లాకాకుండ జిల్లాలోని పలువురి ముఖ్యులను చేర్చి సంప్రతించి, అయా ఫిర్కాలలో మంచివ్యక్తులను యేరుకొని, అట్టివారిచేతకూడ దరఖాస్తులువేయించి తర్వాత సెలక్టుచేసివుంటే ప్రాంతీయకోతలు, అనారోగ్యాలు, అసమ్మతులు, మొదలైనయిబ్బందులురాకుండా అందరు గట్టిగనిలచివచ్చివుండేది. ఇప్పుడు మెజారిటీభాగం అడ్డు రకంగా యేర్పడ్డది.

జిల్లా సెలక్షను బోర్డు ఆఫీసు విచారణకు వచ్చిన్న రాష్ట్ర కాంగ్రెసువారు స్థానిక పరిస్థితులు తెలియని కారణముతో అన్యాయానిని చేయబోయి కోరినచేసినట్లు అయినది. ఇతర వ్యక్తుల ప్రీతివాత్సల్యాలకు కొందరు స్వార్థము, మొండి పట్టుదలేగాని సమష్టి క్షేమము, తమ బాధ్యత తెలియని కొందరు దెబ్బకు దెబ్బకొట్టుకోలేక యేదో ఒకటి చేయడమువలన దీని పర్యవసానము కాంగ్రెసు ప్రతిష్ఠ చెడడం, దెబ్బతినడం ఏర్పడినది. ఎన్నికల అనంతరము యీ అన్ని పరిస్థితులు గమనించిన తర్వాత ముందు ఎట్లా ప్రవర్తించి ఎట్లా నడుచుకొనవలెనే విషయముయొక్క అనుభవముకూడా యేర్పడినది. యీ కారణములతో ముమ్ముందు కాంగ్రెసు ఏవిధముగా ప్రవర్తించాల అనేదికూడ నేర్చుకొన్నది. యీ ఆత్మపరీక్ష యీ సింహావలోకనం భావి అభ్యున్నతికి మార్గమువుతుంది. యీ ఎలక్షనువలన యిది కాంగ్రెసుకు జరిగిన మేలు.

ప్రజలకుకూడ ఒక గుణపాఠము యేర్పడినది. ఈ ఎలక్షనులలో కమ్యూనిస్టులు, సోషలిస్టులు, అరాచక ప్రచారాలు చేస్తూవుండడంవలన వాటికి తలలొగ్గి, తమ పరిస్థితి, మంచిచెడ్డలు తెలియకుండా, ప్రక్కయిల్లు తగలబెడితే తర్వాత తమయింటికి ముప్పుఅని ఎరుగకుండా, పైప్రక్కన చెరువు తెగగొడితే క్రిందప్రక్కన వుండేవూరు తుడుచు కొనిపోతారని గమనించకుండా, తాజెక్కిన కొమ్మ కొడితే తనకేముప్పుఅనేది యోచించకుండా వ్యక్తులమీదవుండే ద్వేషముతో ఎలుకకోసరము యింటికి నిప్పు పెట్టినట్లు అనాలోచితముగా, అవ్యక్తముచేశారు- ఎందరో తెలిసినవారు అనేవారు కూడ. ఇంతటిదైనా కాంగ్రెస్ సరియైనప్రచారం వున్నట్లయితే ప్రజలు తమ బాధ్యత తెలుసుకొని చేసే అవకాశానికి చింతపడి, ముమ్ముందు సరియైన మార్గాన నడవడానికి అవకాశముంటుంది. కా[illegible] ఈ ఎలక్షను వుపకరించిందనే భావించవలసివుంటుంది.

* * *

యీ ఎలక్షనులో ఫలితాలవారీగా పార్టీ పక్షముగా యివి:—

[illegible] 20, కమ్యూనిస్టు 10, ముస్లిం 4, [illegible] 4, [illegible] 8, [illegible] 1, [illegible] 1, కేవాం [illegible] 1, [illegible] 1, నిక్ష [illegible] 1, మొత్తం 52.

ఈ విధముగా గెలిచినారు. కావున మెజారిటీ పక్షమువారికే అధ్యక్ష, వుపాధ్యక్షులుగా ఎన్నుకోవలసి వుంటుంది.

ఇప్పటికి జరుగుతున్న ప్రచారాలనుబట్టి (1) బంగర్లు కోదండరామరెడ్డి (2) పెలమెరు వెంకటరామానాయుడు (3) బెజ్జం రామకృష్ణారెడ్డి గారలు బహిరంగముగా ప్రచారము చేస్తూవున్నారు. ఈ ముగ్గురిలో కోదండరామిరెడ్డి రామకృష్ణారెడ్డిగారలు మాత్రమే రైలుకు పోయినారు. వెంకటరామానాయుడుగారు మాత్రము రైలుకు పోలేదు.

ఈముగ్గురు వ్యక్తుల తారతమ్యాలనుపట్టిమాస్తే కోదండరామిరెడ్డి కొంతకాలము ప్రెసిడెంటుగా వున్నవాడు. ఇతనిమీద చార్జీలుఅన్నీ వ్యక్తి త్వములో కల్పించబడినవేగాని యిందులో యదార్థము కించిత్తుకూడలేదు. ఈవిషయము యీచార్జీలు కావలెనని మోపినవారికే ప్రత్యక్షముగా తెలుసును. ఇంకా యితని కుటుంబదెబ్బ రూ 15 వేల దాక పోగొట్టుకున్నారు. ఆనాటి యితనిపరిస్థితులు ఎరిగినవారందరికి తెలిసినవిషయమే. ఇతనిచదువు విషయం సామాన్యము. కాని పరిపాలన సమర్థతతో నిర్వహించగలడు. అయితే సభలలో ధారాళంగా మాట్లాడలేకపోయినా ఈనాటికి సంపాదించలేకపోవడం విచారకరమే. తర్వాత రామకృష్ణారెడ్డి విషయం. చదువులో సామాన్యమే. సభలలో వుపన్యాసాలు దంచికొట్టగలడు. కేవలము వుద్రేక స్వభావము కలవాడు. ఇచ్చిపోనుతనము ఎక్కువ తనుఅనుకొన్నదే సాధించవలె అనే మూర్ఖపు పట్టుదల. ప్రథమనుండి యిప్పటివరకు ప్రతి ఎలక్షనులోను తనయిష్టప్రకారము జరుగలేదని కాంగ్రెసుకు ఎదురు తిరిగి వ్యతిరేకముగా నడిపినవాడే. నిదర్శనాలు- రేబాల సుందరరామిరెడ్డి జిల్లాబోర్డు ఎన్నికలలో వ్యతిరేకము చేశాడు. జిల్లాబోర్డుకు తన్ను సెలక్టు చేయకుండా రేబాల దశరథ రామిరెడ్డి గారిని సెలక్టు చేసినపుడు తీవ్రంగా వ్యతిరేకముచేసినాడు. గత శాసనసభా ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థి గోపాలరెడ్డిగారికి ప్రత్యక్షముగా పోటీగా వామమారెడ్డినిపెట్టి అతనికి డిపాజిట్టుకట్టి ప్రోత్స వపరచి బల్పించి, తనసాయ శక్త్యాన కాంగ్రెసు వ్యతిరేకము చేసినాడు. కాంగ్రెసు అధ్యక్షుడు కృపలాని మద్రాసు వచ్చినపుడు ప్రకాశముగారికి అయన వ్యతిరేకముగా వున్నాడనే కారణముతో "డైన్ వుయిత్ కృపలాని" అనే నినాదాలతో వ్యతిరేకత చూపాడు. ఈమధ్య తనపత్రికద్వారా కమ్యూనిస్టు సోషలిస్టులకు వుపకరించే మాదిరిగా, కాంగ్రెసుకు దెబ్బ తగిలే విధముగా వ్యవహరించాడు. యిప్పటి జిల్లాబోర్డు ఎన్నికలలో తనపత్రిక, తాను ప్రత్యక్షముగా కాంగ్రెసుకు వ్యతిరేకముగా, స్వతంత్ర అభ్యర్థులకు అనుకూలముగా ప్రచారాలు; సహాయాలు, చేసిన నిదర్శనాలు అనేకము వున్నవి. ఇదిగాక జిల్లా కాంగ్రెసు అధ్యక్షపదవి తనకు రాలేదనే కారణముతో కాంగ్రెసుకు పోటీ సంస్థనొకదానిని పెట్టి, దానికొక ఆఫీసు మున్నగునవి యేర్పరచి, వ్యతిరేకత సాగిస్తూవున్నాడు. ముఖారాజకీయాలలో అంద వేసినచెయ్యి. అయితే ఒక పక్షాన్ని యేర్పరచడము, ప్రచారము చేయుడం, ఒకపార్టీని చేతపట్టుకొని చతుర్థతగా నిర్వహించడం మున్నగు కార్యములు చక్కగా చేయగలడు. తానువర్కింగు కమిటీ సభ్యుడుగావుండి కాంగ్రెసుకు వ్యతిరేకత గా నడవవచ్చునా అనే యోచనకూడాలేకుండా అనతి కాలముగా నిలబడగలడు. ఇప్పటికే యీ పదవులకోసం రూ 10 వేలదాకా ఖర్చు పెట్టినాడు. జిల్లాకాంగ్రెసు అధ్యక్షపదవి, రాష్ట్ర కాంగ్రెసు వర్కింగుకమిటీ సభ్యత్వం, జిల్లాబోర్డు అధ్యక్షపదవి, ఇప్పుడు కావలసినది ఏ [illegible] యివన్నీ తనకొక్కడికే కావలనే కాంక్ష గాఢ

—[illegible]

DEVALUATION DOES NOT
EFFECT CLOTH TRADE

★

Plenty of goods at reasonable rates

★

Availoble

(For the present chill season only limited stock of

BINNY'S COTSWOL

Please hurry up!

✲

Elegant Stores

(Binny, Mettur & General dealers)
NELLORE

నెల్లూరు గుసగుసలు

ఉత్త నేల కోరక
మిసిండుకుంటారు ఏ ండి? ఇక పొరుగునోటి
పాలు తాగాలింకే!

"పొరుగుంగోపియు పా (త్రావుడు:
ఇప్పు ఎంత తెండాయుడు"

(పాతిపెట్టిందని పిద్యచ్చాత్రీ గారిగోల - యితి
దప్పనా పరిపత్నితేని పదార్థానం)

—క్రిమినల్ ప్రొసీజర్ కోడ్. పష్టాధ్యాయి

దొంగతనాలు

నెల్లూరు కపాడిపాళెంవారిపై దయ జూపు తుండిన కె. ఎర్రయ్య (నెల్లూరు సబ్ మాజిస్ట్రేటు గావుండి యిప్పుడు వెంకటగిరి డిప్యూటీ ఆఫీసుకు మార్చబడినారు) గారింటిలో నే 10 తేది రాత్రి దొంగతనం జరిగింది. వెయ్యిరూపాయల సొత్తు పోయింది. ఎవరు చేసిన ది తాను తనిఖీ చేస్తున్నాడో అవ్యక్తులే చేసి వుంటారని ఆయనకు అనుమానం. వెంకటగిరినుంచి ముందు అంగళ్లు వద్దగొట్టి పోలీసుస్టేషన్ కు వెళ్లి ఫోర్టుఆవిగ్గా నేయిబిగి వస్తున్నానని వెనక్కు వచ్చి నేశారు. ఫీలేనేదు. వెయ్యిరూపాయలు యొక్క డివి అనిఅనుగుతారని అనుమానించాడే మాటపోట్లే మానుకున్నాడు.

"తన దీపమని ముద్దు పెట్టుకుంటే మూతంతా తెగ్గాలింది" అన్నాడు కానిస్టేబులు:—

"తేయ జగ్గిలతగలబడిన
పిరెకుగి సంటు గాకి మేసం" అన్నాడు సుమతి.

• • • •

19—9—49 ఉదయం శిఖరంవారివీధిలో గునుపాటి రాజమన్నారు అంగడిముందు సైకిల్ పెట్టి లోపలకుపోయి వచ్చేలోపల ధర్మారెడ్డి సైకిల్ పరారీఅయింది.

"దొంగా మానవయా పీడా
తస్మైక జాగ్రత జాగ్రతః"

మిల్లు వోనర్లు

జిల్లాపు మరలస్వంతదార్లంతా ఒకటిగా చేరి కంట్రోలు రేటుకంటే తక్కువకు ధాన్యంకొనవలెనని ధరావత్తులు కట్టుకొని ఏకమైనారట. ఈ రామాంజకూటంలో విడుగుంటపాళెం,సర్వేపల్లి మిల్లులుతప్ప తక్కినవన్నీ చేరినవట. ఈవిషయంలో మిల్లువోనర్సు అసోసియేషన్ యేమంటుంది?

తాగుడు పదార్థాలు

వేకెవర్లలో తయారవుతున్న యీ క్రింది తాగుడు ద్రవపదార్థాలను నెల్లూరు ప్రొహిబిషన్ పోలీసు స్వాధీనము చేసుకున్నారు.

అమారా ఫాస్మాత్రం యింకా పైనుండి పరిశీలనజరిగి రాలేదట. రాగానే దానిపంథాకూడా పడతారు.

వరుస నెంబరు	పేరు		టించర్ జింజరు	టించర్ కార్డమం	టించర్ లెమెన్	టించర్ ఆరంజి
1.	క్రిష్ణా ఫార్మసీ	నెల్లూరు			24	6
2.	ప్రసాద ఫార్మసీ	,,	39	8		
3.	లోకనాథం అండ్ సన్సు	,,	55	158	33	33
4.	రవిఫార్మసీ	,,	28	85		11
5.	నేషనల్ మెడికల్సు	,,	44	8		6
6.	పి. ఆర్. గోపాల్ బ్రదర్సు	,,	153	78		39
7.	పి. సుబ్బారావు అండ్ సన్సు	,,		2		
8.	గునుపాటి రాఘవయ్య శెట్టి	,,	229	174	51	142
9.	గునుపాటి రాజమన్నారు శెట్టి	,,		89		4
10.	కలందర్ బేగ్	,,	4	46	9	2
11.	కె. సుబ్రహ్మణ్యం శెట్టి	,,		56		
12.	మెడికల్ స్టోర్సు	,,	4	71	1	20
13.	కె. శ్రీనివాసరావు	,,	14	15		10
		మొత్తాలు	670	735	113	273

మొత్తం 1696 సీసాలుమాత్రం.

నెల్లూరుజిల్లాబోర్డు

కాంగ్రెసు 41. స్వతంత్రులు 9.
ఒక సోషలిస్టు. ఒక కమ్యూనిస్టు.

★

కాంగ్రెసు

1. పాట్లపల్లి గురవయ్యనాయుడు } దర్శి
2. కోరాబత్తిన చిన్నయ్య (హ) }
3. కనుమర్లపూడి కోటయ్య - కొచ్చర్లకోట
4. ఇడమకంటి బ్రహ్మారెడ్డి - తాళ్లూరు
5. శైవ వీరారెడ్డి - పెదారికట్ల
6. బి. మాలకొండారెడ్డి - కనిగిరి
7. బేవిరెడ్డి లక్ష్మిరెడ్డి - పాకపురం
8. పునుగుపాటి రామయ్యనాయుడు - కలిగిరి
9. తూమాటి వెంకటప్పనాయుడు - మాపాడు
10. రావి అచ్చయ్యనాయుడు - కందుకూరు
11. చాగంటి కోటయ్యనాయుడు - కొండపి
12. వలమాటి చెంచురామానాయుడు - సింగరాయకొండ
13. కనుమల్ల సుబ్బరామయ్య - కావలి
14. వడియారం కొండప్ప (హ) - జలదంకి
15. ధనెంపల నరసింహం - కనిమెంపాడు
16. అంబవరం వెంకటరెడ్డి - ఉదయగిరి
17. గణపం వెంకటరెడ్డి - వంగపాడు
18. ఆనం సంజీవరెడ్డి - మహిమలూరు
19. నక్కా రంగనాయకమ్మ - కలువాయి
20. బత్తిన రామకృష్ణారెడ్డి — ఆత్మకూరు
21. నెల్లూరు దశరథరామరెడ్డి — బుచ్చి
22. గాదిరాజు కాశయ్య - కోవూరు
23. కాకుటూరు లింగారెడ్డి - ఇందుకూరుపేట
24. సామిరెడ్డి ఆదినారాయణరెడ్డి - నెల్లూరు
25. కోవాకి రుక్మిణమ్మ - నెల్లూరు
26. వంగల్లు కోదండరామరెడ్డి - పేదూరు
27. కలివెలి సుబ్బలక్ష్మమ్మ - పొదలకూరు
28. కటికనేని కల్యాణరావు - వెంకటగిరి
29. నిడిగుంట వెంచలయ్య (హ) - వెంకటగిరి
30. గుజ్జలపూడి వెంకటసుబ్బానాయుడు - సిద్ధాగుంట
31. నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి - గూడూరు
32. ఓడూరు హసింసాహేబు - గూడూరు
33. వేమారెడ్డి శ్రీనివాసులురెడ్డి - తిక్కవరం
34. పన్నారెడ్డి పిచ్చిరెడ్డి - యల్లసిరి
35. దువ్వూరు నల్లారెడ్డి - నాయుడుపేట
36. వేనాటి వెంకటరెడ్డి - సూళ్ళూరుపేట
37. పీటయ్య - సూళ్ళూరుపేట
38. అబ్దుల్ రజాక్ - పాటిబి
39. పొందు కొండయ్య (హ) - కందుకూరు
40. మహమ్మద్ జాఫర్ సాహెబ్ - ఉదయగిరి
41. టి. అబ్రహాం - మాపాడు

స్వతంత్రులు

1. ఆలపల నరసింహం - పొదిలి
2. లక్కింరాజు కోటంరాజు - గుడ్లూరు
3. ఇందుపూరు బలరామరెడ్డి - బోగోలు
4. కాకు నరసప్పనాయుడు - జలదంకి
5. తాళ్లూరు చంద్రయ్య - అల్లూరు
6. కరణం పద్మనాయుడు - కలువాయి
7. అహ్మద్‌సాహెబ్ - బుచ్చి
8. కాటూరు బలరామరెడ్డి - ముత్తుకూరు
9. మేడికొండ అంకమనాయుడు - పొదలకూరు

కమ్యూనిస్టు

కొన్నా కోటయ్య - కొడవలూరు

సోషలిస్టు

అన్నమేటి వెంకటసుబ్బయ్య - పైదాపురం

———

[6 పేజీకొంవ]

ముగా వున్నది. దానికి యేకృషి అయినా చేయగల సమర్థత వున్నది. శ్రీ వలమాటి చెంచురామానాయుడు గారినిగూర్చి:— జిల్లాబోర్డుకు చాలినంతపదువు వున్నది. సమర్థత వున్నది. అనుభవము వున్నది. మంచిపట్టుదల. చెడ్డవాడు కాడు. అయినే ప్రతి కార్యములోను స్వాతిఎక్కువ ఎవడికి చెరుపు చేసినవాడు కాడు. ఇవి పై ముగ్గురికి గల యోగ్యతలు.

కావున కాంగ్రెసుపార్టి సభ్యులు యోచించి యీముగ్గురికి నేగాక అర్హతగల మరెవరైనాగూడ ఎన్నుకోనేహక్కు తమకున్నది. కాబట్టి జిల్లా బోర్డుద్వారా జిల్లాప్రజలకు ఎవరిద్వారా ఎక్కువ ఉపకారము జరుగుతుందనుకుంటే అట్టివారిని అధ్యక్షులుగా ఎన్నుకోవలసివుంటుంది. పైని సూచించినవిధముగా ఎక్కువమంది సభ్యులుగల కులమువారినే ఎన్నుకోవలెననే పద్ధతిగూడా న్యాయమైనది కాదు. ఈ వర్గా కులము, పదవు పీటకంటె ఎక్కువ అర్హతముంట్లే అధ్యక్షుని నిర్ణయించడం బాగుంటుందని సభ్యులకు మా సలహా.

••• ••• •••

అధ్యక్షుని నిర్ణయించుటకు రాష్ట్ర కాంగ్రెసు వర్కింగ్ కమిటీవారు రేపు (24.9.49) వస్తారని ముందుగా నిర్ణయింపబడియుండినది. ప్రెసిడెంటు ఎలక్షను 24-10-49 తేదీగా నిర్ణయింపబడియుండినందున జిల్లా కాంగ్రెసుకమిటీవారి కోరికపై వారి రాక అక్టోబరు 10 వ తేదివరకు పొడిగింపబడినది. వీరు కాంగ్రెసుసభ్యుల హెచ్చుమంది అభిప్రాయ ప్రకారము చేయవలసివుంటుంది. ఇందులో అభిమానాలు, పక్షపాతాలు పనికిరాపోయినీకరవలెను. రాష్ట్రసంఘమువారు కాంగ్రెసు సభ్యులనేగాక కాంగ్రెసుతో పోటీచేసిన స్వతంత్రసభ్యుల అభిప్రాయముగూడ తీసుకుంటామని తనకు హామీ యిచ్చినట్లున్న అందుకోసం రామకృష్ణారెడ్డిగారు తనప తికద్వారా తనకనుకూలురైన స్వతంత్ర అభ్యర్థులను బలపరచినాడని ఒక బలమైన వదంతివుండినది. దానికి నిదర్శనముగా రామకృష్ణారెడ్డిగారు ప్రతి స్వతంత్ర అభ్యర్థినిగూడ తాను కాన్వాసుచేస్తూవున్నాడు. వాళ్ల అభిప్రాయాలుకూడ రాష్ట్రసంఘమువారు తీసుకొంటారని వాళ్లతో చెప్పుతున్నాడు. ఇది నిజమైతే కాంగ్రెసుసంఘాలు యిక వుండనవసరములేదు. నెత్తిన పెంకులుబోలించుకొని అప్పుడా పాడు కుంటూ స్మశానఘట్టము చేరవలసినదే. కావున యీవుకారును ఎవరు నమ్మగూడదు. రాష్ట్రసంఘమువారుకూడ రామకృష్ణారెడ్డిగారికి యీ విషయంలో ఒకతాకీదు పంపవలసివుంటుంది.

— ఆహ్వానితులకు —
30-9-49 శుక్రవారము రాత్రి 9 గం॥కు
నెల్లూరుటౌన్‌హాల్లో
నేషనల్ ఆర్ట్ థియేటర్సువారిచే — కణ్వశ్రీగారు రచించిన
అంకుశం
అను సాంఘికనాటకం ప్రదర్శింపబడుతుంది.
☞ వర్షాటంకంవల్ల ప్రదర్శనం 24-వ తేదీ ఆది. ఆయుధపూజనాటికి మార్చబడింది — ఆహ్వానితులు గమనించప్రార్థన—

రూపాయవిలువ తగ్గింపువల్ల
వస్త్రవ్యాపారానికి దెబ్బతగలదు
★
సరసమైన ధరలకు కోరినంతసరకున్నది
★
ఈ చలికాలానికి కావలసిన శెన్నని
బెన్నికాట్ఉల్
కొద్దిగా మాత్రమే వుంది — ముందుగారాండి.
★
ఎలిగెంటుస్టోర్సు
బెన్నీ—మెట్టూరు—జనరల్ డీలర్సు
నెల్లూరు

ఎన్నో వచ్చాయి

★

బెంగుళూరు — బెనారసు
కలకత్తా — కోయంబత్తూరు

సిల్కు చీరెలు

వెంకటగిరి — శేలము

నేతచీరలు

పారిజాతాయిబ్బా
అన్నీ అర్గండిరకాలు

★

పికటీకాదు — రెండుకాదు
లెక్కలేనన్ని రకాలు
క్రొత్తస్టాకు వచ్చినవి.

★

అన్నిటికన్న విశేషం
అర్గండి ప్రింటుచీరలు।

ది
భారతీమార్టు
(లిమిటెడ్.)
మద్రాసు — నెల్లూరు

చిత్తూరు డి॥ ము॥ కోర్టులో

E P. 382 of 48 O.S. 158 of 45

లక్కసాని చిన్నమ్మ ... —(D. H.)
లక్కసాని బయ్యారెడ్డి —(J. D.)

పెద్యూలుదాఖలా సొత్తులు పై కోర్టుయందు తే 10-10-49 ది బహిరంగయాలం జరుపబడును.

— షెడ్యూలు : —

చిత్తూరుడిస్ట్రిక్టు పాకాలసబ్‌డిస్ట్రిక్టు పెద్ద రామాపురం గ్రామములో సర్కారుదనంజ సర్వే నెం 222/1 కు యం 1-49 ట్లులో ఎరక్క భాగంవకు వైశాల్యం యం 0-92 ట్లు. సర్కారుదపుంజ సర్వే నెం 20/1 కు యం 10-76 ట్లులో ఎరక్క భాగమునకు వుత్తరం యం 4-36 ట్లు.

కె. వీరరాఘవాచార్యులు,
Pleader for (D. H.)

రైసుమిల్లులో భాగం ఏలం

నెల్లూరు ప్రిన్సిపల్ సబార్డినేట్ జడ్జికోర్టులో.

O. S. No. 72 of 1947

సరాబు వెంకటసుబ్బారావు మైనరు వందున గార్డియన్ NextFriend రావపూటి శ్రీరాములుశెట్టి } —వాది.
నూని వెంకట్రామిశెట్టివగైరా —ప్రతివాదులు.

నెల్లూరుతాలూకా ముత్తుకూరు గ్రామములోని పై దావాలోని శ్రీ సీతారామాంజనేయ రైసుమిల్లులోని 3/5 భాగముహక్కును కోర్టువారివల్ల నియమింపబడిన కమీషనరుగారగు శ్రీ టి. ఆర్. పరమశివంగారు అను వారిచే తే 2-10-1949 దిన సా॥ 3 గంటకు కమీషనరుగారి యింటివద్ద అనగా నెల్లూరు కానుఫలవారి అగ్రహారంలో బహిరంగమైన వేలముచేయబడును. వేలమునకరతులు వగైరాలు కమీషనరుగారివద్ద తెలుసుకొనవచ్చును. వేలమును ఇంతలోపల వాటపెట్టదలచుకొన్నవారు తనిఖీచేసుకొనవచ్చును.

నోటు:- మిగత 2/5 భాగములు పై దావాలోని ప్రతివాదులవి.

—టి ఆర్. పరమశివం—కమీషనరు

పల్లెటూళ్లు
[5-వ పేజీ తరువాయి]

భూమిపట్టాను తీసుకొన్నాడని. ఆ దొంగపట్టాను రద్దుచేయించవలని కలెక్టరు, డిప్యూటీ కలెక్టర్లకు విన్నవించు కున్నామే అది ఏమైంది?

* * *

గాంధీపార్కు కృషిని ప్రారంభించిన పెద్ద సుబ్బయ్యగారికి అందరు సాయపడండి. అధూనికి ప్రభుత్వం వెంటనే పట్టా యివ్వగోరుచు.

* * *

కాకర్లనుండి సారాయికడవలతో ప్రయాణమైన యిద్దరు వ్యక్తులను ఫిర్కాపల్లయి ఆఫీసరు పోలీసుకు పట్టించాడు.

* * *

3 వేల జనాభాగల మా గ్రామానికి ఒక వైద్యశాల లేక పోవడం శోచనీయం. ప్రజల సహాయంతో ప్రభుత్వం ఒక వైద్యశాలను స్థాపించ ప్రార్థన.

—గ్రామస్తుడు

* * *

అనె మసముద్రంపేట దోపిడీ వ్యాపారస్తులు

మాగాణిమకాపరస్తులు 15 మంది ఒకజట్టుగా బయలుదేరి, బందరులో గిట్టుబడకు జత 1-0-0 లు వంతున కొని మధ్యపరగణాలలోని జబ్బల్‌పూరు మొదలగుజిల్లాలో ప్రజలనుమోసంచేసి జత రూ 15 లకు వాయిదాల పద్ధతిలోవేసి లక్షలు గడిస్తున్నారు. ఈ ప్రజావంచకుల దోపిడిని ప్రభుత్వం అరకట్టడ మవసరం.

—రాజాసుబ్బరామయ్య

* * *

సోమవరప్పాడు పంచాయితీబోర్డుకు క్రొత్త అధ్యక్షుడు

పాత అధ్యక్షుడు శ్రీ కోట రామచంద్రారెడ్డిగారు స్వర్గస్థులైనందున, పంచాయితీబోర్డుకు 4-9-49 శ్రీ చేవూరు రామచంద్రారెడ్డి అధ్యక్షుడుగా ఎన్నుకోబడిరి.

—ఒ. వి.

పోస్టాఫీసులు

వవ్వేరు:- 13 తేది వవ్వేరులో ప్రభుత్వం ఒక పోస్టాఫీసును స్థాపించింది.

—నూరి ఆదినారాయణయ్య

* * *

సిదిగల్లు:- 15 తేది క్రొత్తగా పోస్టాఫీసు స్థాపించారు. ఈ సౌకర్యం కలిగించిన పోస్టల్ అధికార్లకు మా హృదయపూర్వక వందనములు.

—వెలంపాటి కాశీపరెడ్డి
—కల్లి రెడ్డి వెంకటసుబ్బారెడ్డి

* * *

బొడ్డువారి పాళెం:- శ్రీ పి. సి. రెడ్డిగారి కృషి మూలంగా 11 తేది క్రొత్తగా పోస్టాఫీసు పెట్టబడింది. గువ్వగుంట, నాయుడుపాళెం, గమల్లపాళెం, బొడ్డువారిపాళెం, కమ్మపాళెం, గుట్టాలదిన్నెలకు యీ పోస్టాఫీసు ద్వారా ఉపాలందుతుంది,

—పి. జి. కె. రెడ్డి.

* * *

పూడుకర్తి:- 9 తేది పోస్టాఫీసుపెట్టి మా అగచాట్లు తీర్చారు. ఒకబోర్డుస్కూలు, హాస్పిటల్ గూడాపెట్టి పుణ్యంగట్టుకోండి

—వెంకయ్యనాయుడు

* * *

అన్నారెడ్డి పాళెం:- 12 తేది పోస్టాఫీసు పెట్టారు. సంతోషం. మా గ్రామానికి పోస్టల్ సౌకర్యాలు కలుగజేసిన జిల్లాపోస్టల్ అధికార్లకు మా వందనములు.

మెట్టు శేషురెడ్డి

ఆస్థానకవి
[4 వ పేజీ తరువాయి]

మధ్యాహ్నం 3 గంటలకు కవి మూర్ధాభిషేక వందన సభ జరిగింది. ప్రశాశంసలందరు గారు ప్రారంభోపన్యాసంలో వైష్ణాన సంఘాల ఆవశ్యకతను తెలియజేశారు. సభాధ్యక్షులు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు తిరుపతి శాస్త్రిగారిని స్మరించారు. వెంకటశాస్త్రిగారిని శ్రీనాథుని పోల్చడం సమంజస మన్నారు. పారిజాతాపహరణం గారి శ్యామలాదండకము శ్లోకములు చదవబడినవి. నీలకంఠ నారాయణరావుగారు, శివశంకరస్వాములవారు, గడియారంవారు, దేవులపల్లివారు శాస్త్రిగారిని పొగడి, ప్రభుత్వము శాస్త్రిగారిని ఆస్థానకవిగా నియమించుటలో ఔచిత్యం ప్రకటించియున్నారు. తర్వాత అనేక సన్మాన పత్రాలు సమర్పించబడినవి.

రాయప్రోలువారు "మాధురీ దర్శనము" అను కావ్యాన్ని కృతి ఇచ్చారు. కోట సుందరరామశర్మగారు "సప్తశతి" అనే హిందీ గ్రంథానువాదాన్ని శాస్త్రిగారికి కృతి ఇచ్చారు. కొందరు కవులు శాస్త్రిగారిని ప్రశంసిస్తూ పద్యాలు చదివారు. వీరిలో మన మోచర్ల (సరసకవి) దీపాలవారున్నారు.

రాత్రి 10 గంటలకు రాజేశ్వరీ నాట్యమండలివారు "పాండవోద్యోగ విజయం" నాటకం వేశారు.

18 తేది ఉదయం 8 గంటలకు దక్షిణదేశ కవి పండిత సమ్మేళనం జరిగింది. మధ్యాహ్నం 3 గంటలకు ఆంధ్రసాహిత్య సభజరిగింది. నాటకంలో పాల్గొన్న వారికి నటరాజప్రతిమలున్నూ గుంటూరు స్టార్‌థియేటరుకు రు250లున్నూ యిచ్చి బహూకరించారు — సాహిత్యసభలో మోటూరి సత్యనారాయణగారు ఆంధ్రవిజ్ఞాన సర్వస్వఆవశ్యకతనుగూర్చిన్నీ దానికై జరుగుచున్న కృషినిగూర్చిన్నీ తెలిపి ఆంధ్రులందరూ ఉద్యమ నిర్వహణకు తోడ్పడవలని కోరారు.

తర్వాత వెంకటశాస్త్రిగారికి ఏలూరి సాహిత్య మండలివారి సన్మానపత్రం, శాలువ, అర్ఘనాట పదారులు సమర్పించబడ్డాయి. శాస్త్రిగారిపేర ఆంధ్రాయూనివర్సిటీ ఏర్పరచబోయే స్వర్ణపతకానికై రు 500 నిధి యివ్వబడినది. ఈవిధముగా కార్యక్రమం మహోత్కృష్టంగా, అత్యంత వైభవోపేతంగా జరిగింది. సన్మానకార్యక్రమంలో సుప్రసిద్ధ ఆంధ్ర పండిత కవిశ్రేణ్యులందరూ పాల్గొన్నారు.

నెల్లూరు ముచ్చట్లు
[5 వ పేజీ తరువాయి]

వులు, అమ్మకం — కొనుట జరుగుచుండును.

పశ్చిమ గోదావరిజిల్లాలో పాలకొల్లుమున్నగు ముఖ్య ప్రదేశాల్లో యీ సంతల ఏర్పాట్లు బహు చక్కగా జరుగుచున్నవి. ఒక్క పాలకొల్లులో మాత్రమే ప్రతివారము ఒకలక్షవ్యాపారం జరుగుతుంది. ఇవి ఉత్పత్తి కొనుగోలు దారులకు అత్యవసరము. అందువల్ల ఇచ్చటగూడా అందరు ప్రోత్సహింతురుగాక.

అయుర్వేద ఆసుపత్రి

టవున్‌లోని మునిస్పల్ అయుర్వేద ఆసుపత్రి:-

దీన్ని మూలపురుషుని పేరుగాబట్టి శ్యామయ్యంగారి ఆసుపత్రి అని అందామా, పునరుద్ధరించి యింతవనువు కుంకుమ బెట్టి ముత్తైదువుగా చేసిన కలవలవారి ఆసుపత్రి అని అందామా, రామగాను అది సుంకువారి యింటిబాడుగ నిమిత్తం ఏర్పడ్డదా అనే స్థితి వచ్చిందికాబట్టి సుంకువారి ఆసుపత్రి అని అందామా, అదీగాదు కేవలం గురుమూర్తి శాస్త్రిగారి ఉపసంపాదన నిమిత్తం ఏర్పడ్డదా అనేగతికి చేరిందిగాన గురుమూర్తి శాస్త్రిగారి ఆసుపత్రి అని అందామా, లేక డాక్టరు వున్నా లేకపోయినా వచ్చినవారికి లేదనకుండా ఇంత భాస్కరలవణమో, లేక పుల్లమూరిలో, కాక వెదురుప్పుచేయని వాకిపాటి మూర్ఖమో, ఏదోయింత వాళ్లమొహానగొట్టి పంపుతుంటాడు కాబట్టి అనంతయ్య ఆసుపత్రి అని అందామా? నాకేదీ తోచడంలేదు.

"స్మృతాధారం పాత్రము - పాత్రాధారం స్మృతము" అన్నట్లు ఆసుపత్రార్థం డాక్టరా? డాక్టరార్థం ఆసుపత్రా? అనే మీమాంస ఏర్పడుతుంది యిక్కడ.

డాక్టరుగారు కోర్టుపనులు, వర్తీలర్లులు, బాకీల దండకాలు, ఇత్యాదులన్నీ తీర్చుకొని తాపీగా చెన్నపట్నం పోకిలారాయుడు రీటికి పోయినట్లో, నెల్లూరు శాతాభానీయుడు నిర్యాణార్థం చరిత్రాత్మకమైన తోలి రంగరినాలకు స్థానమైన ట్రంకురోడ్డుకు పోయినట్లో, పాతకోటుతో - పురాణ శిరస్త్రాణంతో - శీర్షించిన దర్పంతో ఆసుపత్రి తీసేకాలనికి కాకుండా- మూసే కాలానికి చేరుకుంటాడు దూకించిపోయింది నరుసూ.

మందులు చూడబోతేనా ఇండియన్ మెడికల్ సంస్థవారు సెలెక్టుచేసిన ఔషధాలు తీరికలేక కాబోలు అనిచేయరు. ఇక యెందుకండీ యీ ఆసుపత్రి జీవించియుండడం?

ఆయుర్వేద విశారద శ్రీమాన్ వేదమూర్తులైన డాక్టర్ గురుమూర్తి శాస్త్రిగారు 19 తేది నాడుగూడా సా॥ 4-20 నిమిషాలకు ఆసుపత్రికి వచ్చినారు. జ్వరాలు ఎక్కువగావుండే యీ దినాల్లో ఎంతో ఉపకరించవలసిన యీ సంస్థ ఈ విధంగా పాడైపోతుంటే ఒకనాడు కళకళలాడుతుండిన పుణ్యదినాలు చూచిన కండ్లుగాబట్టి ఆయా చిరిగా అశ్రుపూరిత మౌతున్నవి.

చేర్‌మేన్ అతివ్యాప్తిలో తీరదు కాబట్టి అయన్ను మనమేమి అనడానికిలేదు; వైస్ చేర్‌మేన్‌గారా? అతని వ్యాపార లాభానికి ఉపకరించే ఏదుపుకాదు కాబట్టి ఆయనచూడలేదు అనే నింద ఆయనమీదమోపితే కాశిలో గోవును చంపినపాపం మనకు చుట్టుకుంటుంది; ఎలెక్షను దినాలనే అవసరమయుండ్గరకు రాలేదు కాబట్టి కౌన్సిలర్లు చూడడంలేదు అనే అపవాదానికి తావులేదు. ఇక కమీషనరా ఆయనకేమిబట్టింది? "రామాస్వస్తి. రావణాస్వస్తి" అంటే ఆయనకాలంగాస్తపోతుంది. ఇక ఎవడికి బట్టినచావు ఎక్కెక్కి ఏడ్వటానికి?

సంగన్న పదిమందికి ఉపకరించే చిన్ని వీరాస్వామి శెట్టిగారి కొళాయి పీకందడానికి బడిన శ్రమలో కోటోవంతు దీనికి శ్రద్ధతీసుకుంటే ఎప్పుడో బాగుపడిపోను.

ఓం శాంతి శ్శాంతిః—

తోటపల్లిగూడూరు కేసు

గాదుబట్టి అబుద్ధిపూర్వకపు, భానీ బుద్ధిపూర్వకపు కొట్లాటజరిగిందితోటపల్లిగూడూరునందు తాత్కాలికోద్రేకంతో—

వి. ఆర్. రామస్వామీ! నీవింతలో మాకు మరుపురావు; రాలేవు. నిర్భయులమైనామయ్యా నీపెట్టేకారకు మేము!

కేసులు ఉన్నవివున్నట్లు వ్యవహరిస్తే బాగుండును. ఉన్నవి లేనట్లు, లేనివి వున్నట్లు వ్యవహరిస్తారు ఏంఖర్మమో? అదేమంటే టంకంలేకుంటే బంగారం అతికదంటారు. సరే! మీకర్మమిది, మాకర్మమది.

నాకింటిలోవాస్తే ఈకేసు తోసివెయ్యడం కూడా కతిపిధాలమేలైఅయిందంటాను. ఈర్ష్యలు పెరిగిపోకుండా యీనాటికైన రాజీపడడానికి ఎంతోసదవకాశం లభించింది. (దక్కిం రాజీపడని వారా అని పధ్యాలోకిల) "మవబంగారం మంచిదైతే కంసాలి ఏంచేస్తాడు?"—

తట్టిపోయినరోడ్డును వర్తిల్లుమాత్రం యిక యీ

— తరువాయి 7 వ పేజీలో

ఆ సేతు హిమాచల పర్యంతం

[1 వ పేజీ కొనసాగింపు]

కాని జాగ్రత్తకోసంగాని, విదేశ శత్రుత్వంవల్లగాని అరెస్టుచేయబడివుంటే ఈ నియమం వర్తించదు. జాగ్రత్తకోసం ఒకరిని నిర్బంధించవలసి వస్తే పార్లమెంటు నిర్బంధకాలాన్ని మూడు నెలలకుపైగా విధించవచ్చు.

ఇంకొక తీర్మానంలో ఇన్కంట్యాక్సు కేసు లను విచారించడానికి వుంటుండిన అధికారాలన్నీ సుప్రీం కోర్టుకే ఇవ్వబడినవి.

ప్రభుత్వం స్వాధీన పెట్టుకుంటున్న ఆస్తులను చట్టబద్ధంగానూ, క్రమ మార్గంలోనూ స్వాధీన పెట్టుకోవలెననీ, అట్టి, చరస్థిరాస్తులకు శాసన పూర్వకంగా నిర్ణయించబడిన నష్టపరిహారం యివ్వబడుననీ, తీర్మానం చేయబడినది. క్రొత్త రాజ్యాంగం వచ్చేముందుగానే నష్టపరిహార సంబంధమైన చట్టం ఏదైనా చేయబడియుంటే, అది న్యాయకోవిదుడి అధ్యక్షుని సమ్మతి పొందబడినప్పుడు, ఏకోర్టుగానీ దానిని ప్రశ్నించడానికి వీలులేదు. క్రొత్త రాజ్యాంగం వచ్చేదానికి 18 నెలలు ముందుగానే శాసన సభలు చేసివున్న టువంటి చట్టాలను రాజ్యాంగం ప్రారంభమయ్యాక అధ్యక్షునికి పంపి ఆయనఅనుమతి పొందవలెను.

మరొకతీర్మానాన్ని బట్టి వార్తా పత్రికలపైన పన్ను విధించే అధికారం కేంద్రప్రభుత్వ పరం చేయబడింది. కేంద్రప్రభుత్వ ఆస్తులపై రాష్ట్రాలు పన్నులు వేయకూడదనీ కూడా నిర్ణయించ బడినది. అస్సాంలోని కొండ ప్రాంతాల పరిపాలనకు నవరాజ్యాంగ విధానంలో కట్టుదిట్టాలు చేయబడినవి. పెద్దుల్లో ప్రాంతపరిపాలన విషయంలో సంస్థానాలకు ప్రభుత్వాలకూ, ఆదేశాలివ్వడానికి కేంద్రప్రభుత్వం అధికారంకలిగివుంటుంది. కొండజాతుల అభివృద్ధి సలహాసంఘాలు నియమిస్తారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల రెండింటికి అధికారముండగల కొన్ని అంశాలనూ, కేంద్రప్రభుత్వానికి మాత్రమే ప్రత్యేక అధికారంవున్న అంశాలను నిర్ణయించి వాటిపై అధికార వివరాలు విశదపరచబడినవి. పరిషత్తు యీసమావేశం 17తేదిలో సమావేశమైనది.

రాజ్యాంగ పరిషత్తుయొక్క సమావేశం మరలా అక్టోబరు 6 తేదీ నాటికి వాయిదావేయబడింది. నవంబరు 18 తేదికి చర్చ పూర్తికావలెనని నిశ్చయింపబడినది. నవంబరు సమావేశంలో రాజ్యాంగం మూడవమారు ప్రతిపాదించబడి ఆమోదించబడ వలసియున్నది.

రాజభాష విషయంలో గోపాలస్వామి అయ్యంగారి తీర్మానాన్ని బలపరచవలెనని విప్ పుట్లు ఆక్షేపణ తెల్పుతూ, పురుషోత్తమదాస్ టాండన్ పరిషత్తు కాంగ్రెసుపార్టీకి రాజీనామా ఇచ్చారు. మిస్టర్. కె.లారీగారు ఉర్దూ పట్ల పరిషత్తు ప్రదర్శించిన విముఖత కారణంగా పరిషత్తు సభ్యత్వమునకు రాజీనామా ఇచ్చారు.

* * *

కాశ్మీర్ సమస్య

దేశ క్షేమదృష్టితో కాశ్మీర్ భారతదేశంలోని భాగం కావలసిందేననీ, భారత ప్రభుత్వ వైఖరిలో ఎట్టిమార్పులూరాకవనీ, పాకిస్థానుపై యుద్ధం ప్రకటించాలన్న తలంపు తమకులేదని పండిత నెహ్రూ ఫిరోజ్ పూర్ లోజరిగిన మహాసభలో ప్రసంగించారు. నడిచిన మంత్రివర్గ ప్రయోగం పెడతిరిగినందువల్ల మరలా భద్రతామండలికి నివేదించుకోడానికి త్వరలోనే లేక్ సక్సెసుకు ప్రయాణం కట్టనుంది కాశ్మీర్ కమీషన్.

* * *

కాలజ్ఞానంలేని ఉత్తరాదివారి పిడివాదమువల్ల

దక్షిణాది ద్రావిడ నాడీయులకు, కాశ్మీర్ అబ్దుల్లా విరోధులకు, పాకిస్థాన్ మిత్ర మండలికి మంచిబలం కలుగుతుంది.

భాషావిషయక తర్జన భర్జన ఉగ్రతరమించినది. అంబేద్కర్ అన్నట్టు సంస్కృతం దేశరాజభాష కావలెనని కోరినాడు. విచిత్ర పరివర్తనం; అవర్ణాయ—సవర్ణాయ అని అందర్నీ ఇంతకాలం ఏడిపించి, సవర్ణులలో ద్విజన్ములైనవారందరికైనా సరే అందుబాటులోలేని సంస్కృతమును ఆదరించు అవస్థ అంబేద్కరునకు ఎట్లు కలిగినదో నే నూహింపజాలను. (ప్రస్తుతమా పండితుడు సిద్ధాంతీకరించు రాజ్యాంగవిషయములు అనేకములు అనేకులకు సంస్కృత ప్రాయములుగనే వున్నవి.)

సంస్కృతము నేర్చుటకష్టము అని నేనంగీకరించను. సులభసంస్కృత పాఠమునకు జ్ఞానభాండారమైన భండార్కర్ హామీవున్నది. రాష్ట్రీయ స్వయంసేవకసంఘపు వలంటీర్ డ్రిల్ సంస్కృతములోవున్నది. వారి రాష్ట్రగీతము అందులోనే వున్నది. టాగూర్ బెంగాలీ జనగణమన వలెనే సంస్కృత వాచకమంతయూ సులభముగ జవాబకి బోధపడగలదు. పిచ్చి హిందీ (లేక హిందీ పిచ్చి అనండి, ఎలాగైనా ఒకటే) కంటే మంచి సంస్కృతం మేలు.

కాని దేశీయ సామాన్యభాష ఉత్తరాదిన హిందూస్తానీయేగాని అన్యభాష కాజాలదు. స్నిగ్ధవర్ణ ఆకాశ్ దేశ్లో కైసా అద్భుతస్వర్గ్యహై... హిందూస్తానీ కాదు. బుద్ధదేవ్ కేశంగం అసలే కాదు. కే. కే. సర్ తేజ్ బహదూరు సప్రూగారు తెలిసి నట్టి కే. కే. జిన్నాసాహెబుకు తెలియని కే హిందూస్తానీ. కోర్టులో ఒక హిందూస్తానీ దావ్యమెంటును సప్రూసహాయంతోనే జిన్నా గ్రహించగల్గినవృదంతం లోకవిదితం.

ప్రజారాజ్యంలో ప్రజలు అత్యధికసంఖ్యాకులు. అధికవిస్తీర్ణంగల ప్రదేశంలో సర్వసాధారణంగా వాడుకలో మాట్లాడుకునేభాష దేశీయ రాజభాషఅయితే, దానిని నేర్చుకోవలసినవారు బహు స్వల్పసంఖ్యాకులుగా వుంటారు; వాడుకలోని భాషగనుక త్వరగా నేర్వగలరు.

పరిషత్తులోచేరిన ఉత్తరాదిబలగం మూర్ఖాతి మూర్ఖంగా ప్రవర్తించి నెహ్రూ, ఆజాద్ ప్రభృతులకు తలవేపనాయకులైనారు. హిందూమహాయుగం-మహాత్మ దీయమహాయుగం-బ్రిటిష్ మహాయుగం-ఇక హిందీమహాయుగం ఈదేశంలోరావలెనని ఉత్తరాదివారి సంకల్పంకాబోలు! కాలజ్ఞానంలేని వీరి పిడివాదములు సత్ఫలితములు ఎట్టివనగా:- దక్షిణాది ద్రావిడ నాడీయులకు, కాశ్మీర్‌లో అబ్దుల్లా విరోధులకూ, పాకిస్థాన్ మిత్రమండలికీ మంచి బలంకలుగుతుంది.

◆ ◆ ◆

ఇకపోతే లిపి విషయం. భాష హిందీగనక, హిందీమూర్ఖులు దేవనాగర లిపినే కోరుకున్నారు.

నదీ జల పంపకం

పంజాబు నదీజలపంపకం తగాదాను అంతర్జాతీయ న్యాయస్థానానికి అప్పగించేఅలోచనలేదని మన రవాణామంత్రి గోపాలస్వామి అయ్యంగారు పత్రికా విలేఖరులకు తెలిపారు. కాశ్మీరులో మనకులభించిన న్యాయంచాలక మరలా దీనిని కూడా ఎందుకు అంతర్జాతీయరంగానికి అంటకట్టడం?

ముఫయివీండ్ల అనుభవంతో, అటాన కోమన్ లిపిని అనుకూలించారు. టి. కే. శితాకితోన్ దానినే ఆదరించారు. గాంధీజీ ఉర్దూ లిపినికూడా వుండమన్నారు హిందూస్తానీభాషకు. ఇవన్నీ తుంగల్లో తొక్కారు. హిందీపిచ్చి పెర్గింది. హిందీభాష దేవనాగరలిపి.

అటే మనకు కేవలం హిం. వి. వారి అనుగ్రహమే. అంకెలుకూడా అసలు మార్వాడీ అంకెలు కావాలన్నారు. అంటే 1,2,3, బదులు తెలుగు అంకెలు ౧,౨,౩ కావాలంటారు. జగమెరిగినవి 1,2,3 రకం. దేశంలో నేడు అందరికీ తెలిసినవి అవే. పెద్దబాలశిక్షలో అర, పరక, మువ్వాతిక లెక్కలతోబాటుగా వుండేది ౧,౨,౩ అంకెల హిం. వి. వారి పుణ్యాన 1,2,3 అంకెలే చివరకు అంగీకారమైనవి. దేశమంతా భాషకూ, లిపికీ హిం. వి. వారికి లొంగితే, అంకెలలో వారు ఇతరులను అనుగ్రహించినారు.

అట్టిరాజీపద్ధతి ఇష్టంలేక ఇటొకరు, అటొకరు పరిషత్తులోనుంచి నిష్క్రమించినారు. తమ నిరసనను ప్రకటించి టాండన్ సాహెబ్ కాంగ్రెసు పార్టీకి, లారీబాబు పరిషత్తుకు ప్రణామంచేసి వెళ్లినారు. మున్షీ- గోపాలస్వామి- నెహ్రూ- ప్రసాద్ లంతా కలిసి. త్రివ్విన కొండలో దొరకిన ఎలుకకు మొదటి పర్యవసానం హైదరాబాదుకి పరిషత్తులో స్వయంకృత స్వస్తివాచకం.

◆ ◆ ◆

భాషకంటె మనకు లిపి అత్యవసరసమస్య. ఆంగ్లం మాతృభాషగాగల దేశాలలోకంటె ఎక్కువమంది మనదేశంలో ఇంగ్లీషును ఉపయోగిస్తారు. అనగా అంతమందికీ దక్షిణాదిన, ఉత్తరాదిన ఇంగ్లీషులిపి (రోమనులిపి) తెలుసునని తేలింది. ఈలిపిని సంస్కరించి, బెర్నార్డ్‌షా పద్ధతిలో మనం వాడుకుంటే దక్షిణాది భాషలను, ఉత్తరాది భాషలను సులభంగా పరస్పరం నేర్చుకోగలరు. దక్షిణాదివారికి ఒకభాషమాత్రమే క్రొత్తదిగా వుంటుంది. లిపి తెలిసినదేగనక ఆక్రొత్తదనంకూడా వుండదు. మనదేశంలోని భాషలకు, ప్రపంచంలోని ఇతరభాషలకు మంచిలింకు ఒకటివుంటేది.

◆ ◆ ◆

ముస్తఫా కెమల్ పాషా అధికారంలోకి రాగానే టర్కీలో పేజ్ టోపీకించి వారితోపి పెట్టించాడు. మనకు ఇదివరకు పడిన టోపీలాంటివి. కెమల్ పాషా టర్కీ లిపిని సంస్కరించి, రోమనుపద్ధతిలో తురకంలోకి సౌ, క్రైస్తవ

అచ్చుకు అన్నిటికీ అంగ్లంవలె, ఫ్రెంచివలె తురకం ఉపకరించేట్లు చేశాడు. 'యూరపకోగ' అని చిరుచుపొందిన సుల్తాన్ దేశానికి, కెమల్ పాలనలో ఆరోగ్యం చేకూరింది. (ఈప్రస్తావన కొంత ఆగష్టు లో గాఢిలో జరిగింది.)

సంస్కరించిన లిపిని, కెమల్ స్వయంగా నేర్పుటకు, అందులో ప్రవీణుడాయెను. పిదప (1928 లో) ప్రభుత్వభవనంలో ఒకగొప్ప విందు చేసి, విచ్చేసినవారికి స్వయంగా, నల్లబోర్డుమీద తెల్లబల్పం (చాక్‌పీస్)తో క్రొత్త అక్షరాలువ్రాసి తురకం తొడిగిన క్రొత్తఅంగిని అందరికీ వర్ణించాడు

◆ ◆ ◆

పోతేపోయింది; హిందీ వ్యాపకానికి మరొక ఏర్పాటును సులభంగా చేయవచ్చును, ప్రతిసినిమా థియేటర్‌లో హిందీ చిత్రాలకు అనువాదకులు వున్నారు. వీరికి వేతనం హెచ్చించి, విద్యగా హిందీని అభ్యసింపకేసి, పగలు వారానికి రెండు రోజులు హిందీ తరగతులు నడిపేటట్లు చేస్తే చాలా బాగుంటుంది. హిందీ ప్రచార సభవారు ఈ విషయంలో శ్రద్ధవహించి వూనుకుంటే సులభంగా అవుతుంది. అవసరమైతే, చిత్రం చూపడానికి ఫ్లాట్ ఖర్చేముంది, థియేటరువారు అట్టి ఏర్పాటును చేసింది లేనికీ తనిఖీచేసి అధికార్లు సర్కార్‌వారు పొందవచ్చును.

అందరికీ హిందీ తెలిసినతర్వాత లేదా లిపియూ అవసరంలేదని ప్రేక్షకులు భావించినప్పుడు, ఈ అనువాదక-అధ్యాపకులకు గౌరవప్రదమైన పెంషన్ ఈయవచ్చును.

—చుండి జగన్నాథం.

జగన్నాథంగారి ప్రకటన

అయ్యా, వృష్ణా

సెప్టెంబరు 11 వ సింగరాయకొండ, బాపట్ల మధ్యలో, మధ్యాహ్నం ప్యాసింజర్‌లో-ఎక్కు, నాసంచితో పొరపాటున బాపట్లలో దిగిపోయినావు. అందులోని బట్టలు నీవేవుంచుకొని పుస్తకాలు, నేపట్ల పంపితే పోస్టుఖర్చు నేనేభరిస్తాను.

—చుండి జగన్నాథం ఏలూరు.

ఈదఫా చదువండి

ఏజంట్లకు ఎక్కువ కమీషన్ యివ్వటేగాక 15 పర్సెంట్లు బోనసుకూడా యివ్వెదము

ది స్టర్లింగ్ జనరల్ ఇన్సూరెన్సు కంపెని లిమిటెడ్

హెడ్డాఫీసు — న్యూఢిల్లీ

బ్రాంచి ఆఫీసు — 10, లింగిచెట్టివీధి, మద్రాసు

యీ కంపెనిలో ఏజంట్లుగా పనిచేయగోరువారు శ్రీయుతా వారడ్రసుకు వ్రాసి వివరములు తెలుసుకొండి.

వి. శంకరరెడ్డి జీ ఏజంటు

146, ఘుడ్డవారివీధి, తెనాలి

25-9-49 నెల్లూరుటౌన్ హాల్లో

ఆదివారము సా॥ 6-30 గం॥కు

★ ★ **ఝాన్సీలక్ష్మి**

అను మహత్తర వీరగాథ హరికథా రూపమున

ప్రసిద్ధ సినిమాతారలు

శ్రీ చిత్తూరు వి. నాగయ్య — శ్రీమతి యస్. వరలక్ష్మిగార్ల సమక్షములో

కుమారి సి. పద్మావతిచే చెప్పబడును.

☞ టిక్కెట్లుగాని ముందుగా సీట్లు రిజర్వుచేసుకోనుడు.

In the Court of the
DISTRICT MUNSIFF – NELLORE

I. A. 615 of 49 O. S. 475 of 49

(1) Mirza Abbas Hussain Saheb and others
—Petitioners—Plaintiffs.

(1) Vema Venkatrami Setty,
(2) Mirza Hussain Alli Saheb
(3) Do Lala miah Saheb
(4) Do Mahomed Alli Saheb
(5) Do Gulam Abbas Saheb
—Respondent—Defendents.

Notice to the above all respondents:—The plaintiffs have filed an application to the court for permission to file and carry on the suit in a representative capacity as representatives of all the Mahammadans of Kakitalupur and neighbouring villages etc., The said application is posted for notice to the defendants to 13-10-49. Any one interested in objecting to the same may appear on 13-10-49, and file thei objections if any. Otherwise the petition will be decided exparte.

W. Vasudevaiya,
Pleader for Plaintiffs.

ప్రకటన

రాపూరుతాలూకా చౌటపల్లి కాపురస్తుడున్ను, మదమంచి వర్సపనాయుడు కుమారుడు పోలి నాయుడు ఇప్పటికి షుమారు ఒక సెలరోజులనుంచి బుద్ధి చాంచల్యంకల్గి వూరు వదలిపెట్టి తిరుగుతు వున్నాడు. ఆయనవల్ల ఎవరుగాని ఏలాటి దస్తా వేజులుగాని, విక్రయములు వగైరాలు వ్రాయించు కున్న యెడల అవి చెల్లనేరవు.

దగ్గుపాటి వర్సమ్మ [వురఫ్] లక్ష్మమ్మ,
పోలినాయుడు తోబుట్టువు.

కనిగిరి డి॥ ము॥ కోర్టులో
S. C. No. 327 of 1949

గాజులపల్లి ... —వాది.
(2) ... —ప్రతివాద్లు.

వాది మొత్తైన రు 130/– లకు దావాచేసివున్నం దున మీ ఆక్షేపణలకుగాను తే 8–10–49 దికి వాయిదా వేసియున్నారు. వాయిదారోజు మీకు గల ఆక్షేపణలను కోర్టులో వారియెదుట తెల్పు కొనవలెను.

—సి. క్రిష్ణారావు – వాదివకీలు.

— నోటీసు —

అనంతపురం డి॥ ము॥ కోర్టులో.

S. C. No. 278 of 1949.

శ్రీ ... సుబ్రహ్మణ్యం (పా) అనంతపురం,
—వాది.

(1) వల్లూరు ఆంజనేయులు (పా) బర్మాలి (2) కె. క్రిష్ణారావు son of సాంబయ్య (పెన్నానది పా) అనంతపురం
—ప్రతివాద్లు.

2-వ ప్రతివాది కె. క్రిష్ణారావుకు నోటీసు:

వాదిపై 2-వ ప్రతివాది తనపరమున్న Pro-Prietor అను 1-లో ప్రతివాది పరమున్నా power of attorney holder గా తే 18–11–47 వ వ్రాసియిచ్చిన ప్రాంసరినోటు పైన రు 481–5–4 లకు దావాచేయబడినది. వాయిదా తే 27–9–49 దికి వున్నది. ఆదినం 2-వ ప్రతివాది తన తకరారును కోర్టులో తెల్పుకో నందున Exparte గా తీర్మానంచేయబడును.

—ఆర్. శ్రీనివాసశాస్త్రి—వాదివకీలు.

కుష్ఠు * బొల్లి

మేహావచ్చలు – సెగ – సవాయి వగయిరా వ్యాధులకు గ్యారంటీ చికిత్స.
వెంటనే క్యాటలాగుకు వ్రాయుడు.
జి. వి. రెడ్డి - ప్రొప్రయిటరు,
వి. రెడ్డి అండ్ కో. [రిజిస్టర్డు]
గోపాలపురం – తూర్పు గోదావరిజిల్లా.
—(వయా) - రేలంగు—

ప్రఖ్యాతి చెందిన
లక్ష్మి సుగంధ వక్క పొడి



అన్నిచోట్ల దొరుకును
లక్ష్మి బీటల్‌నట్ వర్క్సు
ట్రంకురోడ్డు — నెల్లూరు
వక్కలు పొడిచేసి యివ్వబడును—

పక్షవాతమునకు
PARALYSIS CURE (REGD)
మామందుఅమోఘంగా పనిచేస్తుంది. ఆవ్యాధి నుండి విముక్తులనుచేస్తుంది. దిగులుపడ వవసరంలేదు వారం మందు రు 7–0–0
డాక్టర్ బొమ్మా కేశవులు.
(పక్షవాతస్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు.

కళింగజిల్లా

(3 పేజీతరువ)

యూరు. తనజీవనం. పశ్చాత్తాపాన్ని అశోకుడు రాతిస్తంభంపై శాశ్వతంగా చెక్కించాడు. ఇకెన్నటికి యుద్ధానికి తలపడగూడదని ప్రమాణంచేశాడు. చేసినప్రమాణాన్ని నిలబెట్టుకొన్నాడు.

ఆరోజుల్లో అశోకుడు ఆంధ్రదేశానికి ఎదురులేని ప్రభువు. గోదావరి, కృష్ణ మధ్యప్రదేశంలో స్వదేశరాజులు అశోకుని రక్షణలో రాజ్యాలపాలిస్తుండిరి. అంతపెద్ద సామ్రాజ్యం అశోకుని మరణంతో విచ్ఛిన్నమైపోయింది. మగధ శైథిల్యంపోయింది. తక్కినరాజ్యాలుగూడా ఒకటి వెంబడి ఒకటి చీలిపోయి స్వతంత్రరాజుల పాలనక్రింద కువచ్చినవి. మౌర్యవంశంలో తుది రాజును, సర్వసైన్యాధ్యక్షుడైన పుష్యమిత్రుడుచంపి, శుంగ రాజ వంశానికి పునాదులు వేశాడు. గ్రీకులు పడమరతర్వాత, అశోకుని అనంతరం స్వతంత్రాన్ని ప్రకటించుకొన్న కళింగరాజు ఖారవేలుడు మగధమీద దండెత్తాడు. అతడుగూడా అతని స్వరాజ్యానికి గొంటుబడ్డాడు. వింధ్యపర్వతాలకు దక్షిణంగా వ్యాపించియున్న మగధ దక్షిణ ఖండం అగ్నిమిత్రుని పరిపాలనక్రింద వుండినది.

కళింగుల ప్రాభవ, పతనాలు క్లుప్తంగా పైన వివరించాను. పుష్యమిత్రుడు, శుంగులు, కణ్వులు మరెందరోరాజులు, రాజవంశాలు ఏవిధంగా కళింగను శ్రీకాకుళాన్ని—యిప్పుడు ఒరిస్సా రాష్ట్రంలోని గంజాంజిల్లాలకు మధ్యగావున్న ప్రదేశం- చిన్న రాజ్యంగా చేసి అంతరించింది మనకు తెలుసు. కళింగసామ్రాజ్యానికి ముఖ్యపట్టణంగా వుండినదని చెప్పబడ్డ కళింగపట్నం నేడుకూడా వుంది. ఈనాటికి వేలమంది కళింగులు శ్రీకాకుళం, గంజాం జిల్లాల మధ్యప్రాంత గ్రామాలలో; బలిగాం, కొత్తూరు, వీరఘట్టం, రఘునాథపురం, సోంపేట తాలూకాలోని కవిటి, మదనాపురం (భిన్నాల), జరడ, తర్ల, పలాసా, టెక్కలి, నౌపడా, యిచ్ఛాపురం, జడపూడి, బారువ, పర్లాకిమిడి, గుణుపూరు మొదలగు చిన్న పట్టణాలలో, తాలూకాలలో నివసిస్తున్నారు. ఇప్పుడు కాలింగులని పిలువబడే యీ కళింగులు జన్మతః క్షత్రియులు. వారు బూరగాపు కాలింగులు, కింతల కాలింగులని రెండు తెగలు. ఈ కాలింగులలో పెక్కుమంది వ్యవసాయీకులు. మహా అయితే నాటికి ఒక్కరు ప్రభుత్వశాఖలలో పని చేస్తున్నారేమో! కాపులు, పల్లెలు, రెడ్లు, ఉత్తరవిశాఖలోని కరణాలు కళింగుల సంతతివారు. కాలంగడిచే కొద్దీ, ఆకులాలంతా పొట్ట పూడ్చుకొనుటకు వారి వృత్తులు మార్చుకోవలసి వచ్చింది. పై గ్రామాలలోని కాలింగులు మొట్టమొదట క్షత్రియులు. ఆతర్వాత వ్యవసాయీకులుగా మారారు. ఈవిషయంలో చాలా వివాదమున్నది. ఇది చర్చించదగింది గూడా!

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారతప్రభుత్వం పురాతన పేర్లను ఎలా పునరుద్ధరిస్తుందేది మనం చూస్తున్నాం. కథియవాడకు సౌరాష్ట్రం అని; జయపూర్, జోద్‌పూర్, వుదయపూరులకు రాజస్థాన్ అని; తెహ్రి ఘర్వాల్‌కు హిమాచల్ ప్రదేశ్ అని పేర్లు మార్చింది.

ఆంధ్రులు త్వరలో ఆంధ్రరాష్ట్రం పొందబోతున్నారు. ఆంధ్రదేశంలో కళింగ జిల్లా అని వుంటే ఎంత బాగుంటుందో చూడండి! కళింగ జిల్లా ఆంధ్ర కిరీటంలో కురాయిలాగా రాణిస్తుంది.

ఆంధ్రులు నాయీ సలహాను అంగీకరిస్తారని, ఉత్తర విశాఖజిల్లాకు కళింగజిల్లాగా పేరు పెట్టమని మద్రాసు ప్రభుత్వాన్ని కోరుతారని, సభలు జరిపి తీర్మానాలుచేసి యీ వుద్యమానికి బలం చేకూరుస్తారని నే నాశించవచ్చునా?

ఇది న్యాయమైన కోర్కె. నేను ఆంధ్రదేశా నికి కళింగ దేశమని పేరు పెట్ట మనదంతేదు. ఆ జిల్లాను అధికారకర్త్యా పేరుమార్చమని మాత్రం మద్రాసు ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

దీనిలో ఆ సక్తివున్న వారు దయచేసి నాకు వ్రాయండి, నాఅడ్రసు:

S. C. V. Narasimham,
Sevakunj, Rombaugh Raod
Karachi (Pakistan).

పాకిస్థాన్ జాబు

(3 వ పేజీ తరువ)

అక్టోబరులో మాస్కోకు ప్రయాణంకట్టున్నారు గూడా.

లియాఖత్ మాస్కో ప్రయాణ ప్రభావం రష్యాసాహిత్యం విరివిగా ప్రచురింపబడటంలో ప్రతిఫలించింది. రష్యాపత్రికలు, మాగజైన్లు అమ్మకం నాటికి 200 నుంచి 800 వరకూ ఎగబ్రాకింది. రష్యా ఇంగ్లీషుపత్రిక "న్యూ టైమ్సు" అమ్మకం 20 కాపీలనుంచి 200 కు మారింది. "రష్యన్ లిటరేచర్", "యు. యస్. యస్. ఆర్. ఇన్ కన్‌స్ట్రక్షన్" అనే రెండుపత్రికలు ఇన్నాళ్లు బజారులో అరుదుగావుండేవి. ఇప్పుడు తరతరా ఖర్చవుతున్నాయి. మరో క్రొత్తపత్రిక "ఆంగ్లో సోవియట్ జర్నల్" (గ్రామ్స్‌నగరంనుంచి వెలువడుతుంది) కూడా అధికంగా అమ్ముడుపోతూంది.

గోర్కీ, టర్గెనెవ్, చెకోవ్, డోస్టవిస్కీ, టాల్‌స్టాయ్, షాలొకోవ్‌లాంటి రష్యా రచయితల నవలలకు మరలా ప్రముఖస్థానానికి రావటమే గాక, "సోమర్సెట్ మామ్‌హాం" రచనలతో పాటు మంచివిక్రయం సంపాదించుకున్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే, నేటి సాహిత్యంలో రష్యా జీవితవిధానపు వివిధవిషయాలకు చెందిన రచనలు–అవి రష్యా అనుకూలమైనవిగానీ, ప్రతికూలమైనవిగానీ–అట్టివాటికి అధిక ప్రజాదరణ లభించింది. పాతరోజులనాటి రష్యా సాహిత్యం గూడా బాగాఅమ్మ్వని ఒక పుస్తకాల అంగడివాడు చెప్పాడు—

దీనినిబట్టి పాకిస్థాన్ యొక్కవైదేశికరంగానికి ఏమేమి సూచనలున్నాయో తెలుస్తుంది. లియాఖత్ అలీ మాస్కోయాత్రలో మహర్థం యేదైనా కావచ్చునుగాని, పాకిస్థాన్ మాత్రం అంత తొందరగా ఎటువైపుతిరిగి యూగోస్లేవియాదేశపు టిటోగతి పట్టించుకోబోదని గట్టిగా చెప్తున్నాను.

రైతు పంచాంగం

— గమనిక —

కుజునికి వికలావస్థ శనికి దుఃఖావస్థకలవు. యీదోషములుకలన ప్రపంచమున సర్వవిధముల కష్టనష్టము లుండవచ్చును.

హస్త కార్తె

తే 27-9-49 ది హస్తకార్తె ప్రవేశం. నిర్జల రాశి ఖండవృష్టి.

సెప్టెంబరు

24. శని. విదియ ప 1.50 ...
25. ఆది. తదియ ప 11-24 ...
26. సోమ. చవితి ఉ 9-5 ...
27. మంగళ. పంచమి ఉ 6.55 ...
షష్ఠి తె 4.55 ...
28. బుధ- సప్తమి రా 3.17 ...
29. గురు. అష్టమి రా 2.8 ...
30. శుక్ర. నవమి రా 1-21 ...

— నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)
పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును.
డాక్టర్ పిళ్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్,
11, దక్షిణమాడవీధి – మైలాపూరు – మదరాసు-
సంధకోణము బ్రాంచి: 7, సారంగపాణికోవెల – తూర్పువీధి.
తిరుచునాపల్లి బ్రాంచి: 15, పుళియుడివెళ్ళివీధి – తెప్పకుళం. P.O.
— అన్ని మందులషాపులలోను దొరుకును —

ధాతువృద్ధికి
★ ఆనందరసాయనము
★ సీసా 1-కి రు 5-0-0 లు
పి. ఆర్. గోపాల్ బ్రదర్సు,
ట్రంకురోడ్డు—నెల్లూరు

లోకాభిరామాయణం

(2 పేజీతరువాత)

లోకం నమ్మేటట్లు ఇటీవల అతడు ప్రవర్తించాడు. కాని అతని 'జాతీయ' అంతరాత్మను అవకాశ వాదం నుంచి వదలించినదేమో చెప్పజాలము. కమ్యూనిస్టులు రహస్యమనుమలెంగ వలె వారిని అంతను నిరాకరించి వుండవచ్చును. కాని ఇటువంటి ఉదంతం ఒకటి జరిగింది. లోగడ 1935 లో జపాను మీదికి చైనా దుమికవలసివుండగా (ఆత్మ సంరక్షణార్థం) జంగ్ శై షేక్ తటపటాయించెను. కమ్యూనిస్టులు 'సంయుక్తపోరాటము' అనే నినాదము లేవదీసి, అందుకు నాయకునిగా జంగ్ శై షేక్ నే కోర్కొన్నారు. (అంతకుముందు ఏడేండ్లు జంగ్ ప్రభుత్వం కమ్యూనిస్టు "బందిపోటు దొంగల"తో హోరాహోరి పోరాడింది.) కాని జంగ్ జపానీలను ఎదిరించేటందుకు సిద్ధపడలేదు. ఆసమయంలో సియాన్ ఆ దేశాప్రువ పాలకుడైన మిలిటరీ రాజీ చాంగ్ షోలిన్ అకస్మాత్తుగా జంగ్ శై షేకును పట్టుకొని, పట్టి బంధించి, జంగ్ సతీమణికీ, కమ్యూనిస్టులకూ కబురుపంపినాడు. సమాలోచనలు జరిగినమీదట, జంగ్ జపానీలను ఎదిరించటానికి సిద్ధమైనాడు. అంతట ధృఢుడైన చాంగ్ షోలిన్ తనతప్పుకుదండనవిధించమని జంగ్ ప్రభువును కోరినాడు. దయానిధియైన ప్రభువు కటాక్షించినాడు.!

★

అక్టోబర్ పదవతేదీకి, సరిగా చైనా గాంధి సన్ యట్ సేను వర్ధంతినాటికి చైనానంతా జయించినట్లు మావ్ శేటుంగ్ ప్రకటించవలెనని సంకల్పించినట్లు తెలుస్తున్నది. సన్ పతీమణి కమ్యూనిస్టుల రాజ్యంలో సన్ స్మారకభవనాన్ని పునరుద్ధరించి రష్యాతో చైనా గట్టిగా సహకరించాలనే వాదానికి బలమిస్తున్నది. తన భర్త అట్టి సహకారాన్నే అపేక్షించాడనిచెబుతున్నది.

రష్యాదేశం చైనాను ఆర్థికంగా శీఘ్రగతిని సహాయాన్ని ఇవ్వగలదా? మార్షల్ సహాయం మావ్ మరచిపోయేటట్లు స్టాలిన్ చేయగలడా? రష్యావల్ల చాలాసహాయం చైనా కమ్యూనిస్టు విప్లవానికి జరిగిందని పదేపదే మావ్ పక్షంనుంచి ప్రకటన జరగడంచూస్తే, ప్రకటనలోని భావానికీ దాని కర్తయొక్క మనోభిరుచికీ అంతరాయం ఏమీలేదా? అని అనిపిస్తున్నది.

★

ఆటంబాంబు తాత ఇంకొకటి కనిపెట్టబడిందనీ, దానిని ఎక్కడంటే అక్కడ తయారుచేయవచ్చునని డాక్టర్ బ్రాక్ చిషోలిన్ (ప్రపంచ ఆరోగ్యసమితి, కెనడా శాఖాధికారి) ప్రకటిస్తున్నాడు. ఏడు ఔన్సులు ఈపదార్థం ప్రయోగిస్తేచాలును మానవజాతి నాశనం ఐపోతుంది.

ఏదేశంలో మిలిటరీ వేత్తలకు ఆదేశంలోని మిలిటరీ రహస్యాలు తెలుసును. ఇతరదేశాల మర్మాలు తెలియవనికూడా చిషోలిన్ అన్నాడు. ఆ పదార్థం పేరు బిమక్రిమి.

ఒకేసారి నాలుగువారాల రేషన్

పట్టణాలలోగాని, రేషనింగు అమలులోవుండే పల్లెప్రాంతాల్లోగాని కార్డు వున్న వారికి వాగు కోరేటందుల ఒకేసారి 4 వారాల రేషన్ ఇవ్వమని ప్రభుత్వం వుత్తర్వుచేసింది. అయితే ఒకరోజు భత్యం మొదలు 28 రోజులవరకు కోరిన ప్రకారం ఇవ్వబడుతుంది. ఈ క్రొత్తవుత్తర్వు తాత్కాలిక రేషన్ కార్డులకు చెల్లదు.

చిత్రజగత్

(2 పేజీతరువాత)

వచ్చే ఆస్కారం.

* * *

జెమినీవారి 'నిషాన్' [హింది] — 'అపూర్వ సహోదరులు' [అరవం] పూర్తి కావచ్చినట్లు తెలుస్తాంది. మన భానుమతి నటించడంవల్ల ఈ చిత్రంలో తప్పకుండా ప్రత్యేకతవుంటుందనే చెప్పాలి.

* * *

ఏ. వి. యం. ప్రొడక్షన్సువారు తమిళంలో "జీవితం" అనే చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సాంఘిక చిత్రమని చెప్పుతున్నది. దీనిలో తెలుగువాడు, విద్యావంతుడూ, వివేకీ అయిన నవయువకుడు సూర్యనారాయణ నటిస్తున్నాడని ఆనందించేవార్త తెలియవచ్చింది.

* * *

జెమినీకి "గుడ్ బై" చెప్పిన రాజేశ్వరరావు వాహినీస్టుడియోలలో సంగీతదర్శకుడుగా నియమించబడ్డారు. వాహినీవారి చిత్రాలలో గానవాహినులు ప్రవహింపచేయాలి మిత్రమా రాజేశ్వరావ్! మిస్టర్ అద్దేపల్లి రామారావ్ గారుకూడా వాహినీలో సంగీతశాఖలోనున్నారు-శుభం.

• • •

ఆధారమున్నదో లేదో కాని మేం విన్నవార్త మీకు వినిపిస్తాం. కోకిలకంఠపు కోమలి యస్. వరలక్ష్మితో వివాహంకుదర్చటానికి ఒక మద్రాసు జర్నలిస్టు కష్టు-జొల్లి మందుల వ్యాపారస్తుడైన ఒకరితో సంప్రదింపులు మాంచి 'టెంపో'లో సాగిస్తున్నాడని ...

• • •

భాగ్యరేఖను తీర్చిదిద్దిన బాలరాజు చిత్రనిర్మాత బలరామయ్యగారు "స్వప్న సుందరి"కి అతిసుందరంగా వన్నెలు తీరుస్తున్నారు.

• • •

మిస్ కృష్ణవేణినటించిన యం.ఆర్.ఏ. వారి "మనదేశం" ప్రసాద్ దర్శకత్వంక్రింద మొదటి రకపు సాంఘిక చిత్రంగా తయారైంది. అచిరకాలంలో వెండితెరమీద వెలుగులు విరజిమ్మబోతూంది.

* * *

నాగయ్యగారి 'తిమ్మరి మొల్ల'ను యం. ఆర్. ఏ. ప్రొడక్షన్సువారే నిర్మిస్తారని తెలియవచ్చింది. దీనిలో నాగయ్యగారు మొల్లతండ్రిగా నటిస్తారు. తమిళ-తెలుగుభాషల్లో తయారుకాబోతుంది.

• • •

"మహాత్మాజీ" పిక్చర్సు-మద్రాసువారు కె. జి. రావు-జె. వి. రావు ఉభయులదర్శకత్వంతో గాలి పెంచలయ్యగారి గానప్రవంతులతో ఒక 'జానపద' చిత్రాన్ని నిర్మించుటకు సన్నాహాలు చేస్తున్నారు-దిగ్విజయరస్తు.

• • •

దేవులపల్లివారు, మన ఆత్రేయగారు వాహినీలో స్క్రిప్టుశాఖలో పనిచేస్తున్నారు.

• • •

ఈనెల 'తెలుగుసినిమా' పత్రికలో ముఖ్యమైన కబురు — 'అంజలీదేవి' కొత్తయింట్లో చేరటం ఆ సంబంధమైన దృశ్యాలు.

• • •

ప్రఖ్యాత ఫిల్ముతార "ఇన్గ్రిడ్" అమెరికాలో వుంది. ఈమెకు అమెరికా చిత్రసెంటదానిలో నటించమని పిలుపువచ్చిందట. మరికొంతకాలము అమెరికాలో వుండటానికి పాకిస్థాన్ ఒప్పుకుంటే ఆహ్వానం అందుకుంటుందట.

• • •

ప్రఖ్యాత బెంగాల్ ఫిల్మునటుడు ఛాబివిశ్వాస్ ఒక ఫ్రెంచిఫిల్ములో నటించడానికి ఫ్రాన్సుదేశానికి వెళ్ళనున్నాడని ఒకవార్త.

తెనుకు డి॥ ము॥ కోర్టులో.

O. S. No. 341 of 45

మహమ్మద్ యిసాఖాన్ —వాది.
రాంపల్లి కామేశ్వరరావు —ప్రతివాది.

వాదితరఫు దాఖలుచేసిన అడ్వరుటైజుమెంటు ప్రతివాదితాలూకు: యీ నెంబరులో యీదిగువ తెలియపరచిన షెడ్యూలు స్థిరాస్థి 24-10-1949 తేదిన శ్రీ కోర్టువారిఎదుట 10 గం॥లు మొదలు 5 గం॥ల వరకు వేలంజరుపబడును. గాన పాడుకొనువారు పాటు వరతులు వాదిప్లీడరుగారివల్లగానీ, కోర్టువారివల్లగాని తెల్సుకొని పాటుపాడుకోవలసినదిగా తెలియపర్చడమైనది.

షెడ్యూలు: (1) పశ్చిమగోదావరిజిల్లా తణుకు తాలూకా అత్తిలి సబ్ డి॥లో చేరిన అత్తిలి గ్రామం తాలూకు ప్రతివాదిస్వాధీన హక్కు-భుక్తములు గలదిన్ని వేలంకావలసిన స్థిరాస్థి వివరం:-

సంఖ్య	పట్టా నెంబరు	రివిజన్ సర్వే నె	భూమియొక్క స్వభావం	పరిమితం
1	110	392	యినాంపల్లం	2-81
2	84	320	జిరాయితీపల్లం	2-95
				5-67

ట్లు భూమిన్నీ ఇందులోవున్న నానావిధ ఫలవృక్షములతో సహా 1/5 Share కు లోబడే పద్ధతిని వేలము కావలెను.

—కలిదిండి సూర్యనారాయణ, అడ్వకేటు.

నెల్లూరు జిల్లాకోర్టులో

A.S. 78/49 N.Sc. file O.S. 151/46

కాకుమాను నాగమ్మ —అపీలువాది.
(1) పారెడ్డి పిచ్చయ్యవగైరాలు రెస్పాండెంట్లు
6-వ రెస్పాండెంటు పారెడ్డి పిచ్చమ్మకు నోటీసు:

యీనెంబరున అపీలువాది నెల్లూరు సబ్ కోర్టువారుచేసిన తీర్పుమీద అపీలుచేసినందున నోటీస్తు గాను తే 26-9-49 దికి వాయిదా. ఆ దినము పగలు 10 గం॥కు మీరు హాజరై అపీలువిమర్శించుకోవలెను. లేనిచో మీ పరోక్షమున విమర్శించబడునని తెల్పుప్రకటన.

—సి. యల్. శాస్త్రి.
Advocate for appilant.

నెల్లూరు డి. ము. కోర్టులో

E. P. 923 of 48 అసలు నె **616 of 45**

నూతేటి అంకయ్యవగైరాలు —వాదులు.
(1) చిరుమామిళ్ళ నర్సయ్యవగైరా —ప్రతివాద్లు

యీనెంబరు వాదుల తాలూకు స్థిరాస్థి జప్తి చేయించబడి యేలంనోటీసునిమిత్తం 8-10-49 తేదికి వాయిదావేసియున్నారు. గనుక సదరు నెంబరువాదులగు నూతేటి అంకయ్య, నూతేటి పెంచలయ్య అనువారలకు ఆక్షేపణలున్నయెడల సదరు వాయిదా మేరకు పగలు 10 గం॥కు కోర్టుకుహాజరై తెల్పుకోవలెను.

కొండూరు శ్రీనివాసమూర్తి,
ప్రతివాదులప్లీడరు.

నర్సారావు పేట డి॥ ము॥ కోర్టులో

O. S. 362/49.

పేర్నెచెర్వు వీరంభొట్లు —వాది.
(1) పసుమర్తి వెంకటదాసయ్యవగైరాలు —ప్రతివాద్లు.

1-వ ప్రతివాది అనువార్కు: వాది నీవగైరా ప్రతివాదులపైని ప్రాంశరినోటునుబట్టి దావా తెచ్చినందున ప్రత్యుత్తరం చెప్పుకలందులకు 10-10-49 తేదికి వాయిదావేయబడినది. ఆరోజు వుదయము 11 గం॥కు కోర్టుకుహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. టి. యస్. యల్. నారాయణ, వాదివకీలు.

నెల్లూరు డి. ము. కోర్టులో

E.P. 827 of 48 O.S. 790 of 40

పార్లపల్లి యానాదిరెడ్డి —వాది.
వల్లపరెడ్డి ముద్దుకృష్ణారెడ్డి —ప్రతివాది.

— యేలము ప్రకటన —

నెల్లూరుడిస్ట్రిక్టుజిల్లాకా నెల్లూరుతా॥ గూడూరు సబ్ రిజిస్ట్రారు పూడిపర్తి గ్రామంలో ప్రతివాదికి హక్కు-అనుభవంగల కోడుమూగానికి నె 233 పట్టా సర్వే నె 588 రు ఎ 10-12 ట్లు శిస్తు రు 48-1-0 లలో సమిష్టిన ఎ 9-12 ట్లులో ప్రతివాది తనసోదరి శ్రీదేవమ్మకు జీవనాంశం క్రింద వ్రాసిఇచ్చిన ఎ 5-0 ట్లుపోగా నిల్వవుండే ఎ 4-12 ట్లుకు హద్దులు: [తూ] పుచ్చలపల్లి నాగారెడ్డివగైరా మాగాణికొంత యీ నెంబరు భూములు కొంత పోరంబోకు [ద-ప-ఉ] పోరంబోకులు కొంత, ఆ నాగారెడ్డి, కోడూరు పెంచలురెడ్డి భూములుకొంత, యీ నెంబరులో భూములు సర్కారుపాటు రు 2000-0-0 లు.

యేలం నెల్లూరు జిల్లాకోర్టువద్ద 7-11-1949 తేదిన జరుగును. —వి. వి. కృష్ణయ్య,
Pleader for D. H.

పునర్జన్మము కలిగించు
మహాత్ముని ప్రసాదము
'పుంసత్వఖర్జూరపండ్లు' అమృతతిలా
ఇది ధాతుక్షీణత, హస్తక్రియ, శీఘ్రపతనము మొదలగువానినితొలగించి జిగటవీర్యంను పుట్టించి వృద్ధిచేయును. దాంపత్యజీవితమందు సుఖమొందుటకు శ్రేష్ఠమైనది. రతిక్రీడయందు సాటిలేని ఆనందమిచ్చును. వీర్యమునుస్తంభింపజేయుటకు శ్రేష్ఠమయినది. అశక్తులయిన యువకులకు, వృద్ధులకు ఉత్సాహమిచ్చును.
ఎండినపచ్చిక వర్షంవల్ల మొలచినట్లు నవయవ్వనం వీర్యపటుత్వం, దీర్ఘస్ఖలనము, జీవనరములకు అద్భుతంగా శక్తికలిగించి, స్త్రీ పురుషునికి సమానప్రేమకలిగించును. 'అమృతతిలా' వల్ల అంగవరంలలుకొకస్థాలం కలిగి కురచఅంగమును పెంచును. 15 రోజులకు 30 పండ్లుటిన్ను 1 టిన్ను, అమృతతిలా సీసాసహా రు 10 లు పోస్టుఖర్చులేదు
రాజవైద్య H. M. కమాలుద్దీన్
కార్వేటినగరం P. O. —(చిత్తూరుజిల్లా

గనోక్వెల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి.

50 సం॥లుగా లోక ప్రఖ్యాతిచెందిన
కామజ్యోతవటి
ఇది ధాతుక్షీణత, హస్తక్రియ, శీఘ్రపతనము మొదలగువానిని తొలగించి శుద్ధవీర్యమును పుట్టించి వృద్ధిచేయును. దాంపత్యజీవితమందు సుఖమొందుటకు శ్రేష్ఠమైనది. వెల రు 2-8-0
కామ స్తంభన
రతిక్రీడయందు సాటిలేని ఆనందమిచ్చును. వీర్యమును స్తంభించుటకు శ్రేష్ఠమైనది. అశక్తులయిన యువకులకు, వృద్ధులకు ఉత్సాహమిచ్చును. వెల రు 2-8-0
మదనమంజరి ఫార్మసీ
184, చైనాబజారురోడ్డు — మద్రాసు.
నెల్లూరు: ఆర్య ఫార్మసీ.

శాస్త్రీయ ఆయుర్వేద
పేటెంటు ఔషధములకు--
క్షీరసముద్రం ఫార్మసీ
రాజమండ్రి

నెల్లూరు వార్తలు

★

మంత్రి సంజీవరెడ్డిగారి రాక

మంత్రి నీలం సంజీవరెడ్డిగారు యీ నెల 24 తేది శ్రీహరికోటకువచ్చి 25,26 అక్కడనే వుండి 27 తేది మద్రాసు పోవుదురు. వీరి కార్యక్రమంలో శాసన సభ్యుడు శ్రీ బెజవాడ వెంకట నారాయణరెడ్డిగారు కూడా పాల్గొందురు.

బోర్ను మెంట్సు

కసుపూరుఫిర్కా జెవలప్ మెంటు డిపార్టు మెంటు ఆధ్వర్యాన వెంకటాచలసత్రంలో అక్టోబరు 1 తేదినుండి షేడ్ మెంటల్ బోర్ను మెంట్సు జరుగును. అప్లికేషన్లు 24 తేది లోపుగ చేరవలెనని, కూడుకుతాలూకా వాలీబాలుపోటీ పత్రికలకుని నిర్వాహకుల ప్రకటన.

ఆహారకమిటీ

జిల్లా ఆహారకమిటీ సమావేశం 20 తేది కలెక్టర్ ఆధ్వర్యాన కావలిలో జరిగింది. జిల్లా ఆహారపరిస్థితి పరిశీలించారట. జిల్లాలో ఎక్కడధాన్యం అక్కడ నిలిచిపోయివున్నదని, ఎంతోమంది రైతులు తమవద్దవున్న ధాన్యాన్ని తీసుకుపోవలసినట్లు ప్రభుత్వాన్ని కోరారని, ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే తీసుకుపోయేఏర్పాటు చేయమని కోర నిర్ణయించారని తెలుస్తున్నది. బండిపట్టాలు యిదివరకటివలె వ్యవసాయాధికార్లుగాక, యివ్వదలచినవారికేపేర్లు వాయిమాడిస్తే డిప్యూటీకలెక్టర్లు పంపకం చేయవలసినట్లు తీర్మానించారట. ఉన్న 30 టన్నుల ఎముకలపొడి ఒక్క డి. యం. కె. రెడ్డికే యివ్వడం, అందులోముందు ఇవ్వవలసియుండగా యివ్వకుండా, సంధర ఆర్డరొచ్చినతర్వాత యివ్వడం అన్యాయమని, జిల్లా వ్యవసాయాధికారి చర్యనుసభ్యులు విమర్శించారట. వ్యవసాయాధికారి ముఖంతప్పించారు. ఇకమీదట యీ లాటిలోపాలు జరగకుండా హెచ్చరించవలసిందని సభ్యులు కోరారట.

డా॥ సుగుణమ్మ కేసులో అరెస్టులు

డాక్టర్ సుగుణమ్మకేసులో పరారీలోవున్న డా॥ రామచంద్రారెడ్డి-మేనకూరుదశరధరామరెడ్డి గార్లనిద్దర్ని పాస్టాక్-మీరాలుతో యింటర్నేషనల్ సబ్ యిన్ స్పెక్టరు నెల్లూరు స్పెషల్ బ్రాంచి సహాయంతో అరెస్టుచేశారు. సుగుణమ్మవద్దను సెమెంటుని తీసుకపోవలసిన విసీఐడీ వారుకూడా పట్టి, నెల్లూరు సబ్ మేజిస్ట్రేటుకోర్టులో హాజరు పెట్టి, ఆమె వాఙ్మూలముకూడా తీసుకున్నారు. యి. రామచంద్రారెడ్డి, అబ్దుల్ జబ్బారు పరారీలో వున్నారు—

తాగుడు కేసులు

చెన్నూరు చెల్లాశేషయ్య, చెన్నూరు పోలుగాడు, వల్లా రామయ్యలను కొంతసారాయివున్న రెండుసీసాలు, కాపుడు పరికరాలతో—

చెన్నూరు ఆకాశం వెంకటసుబ్బయ్యను 8 డ్రాములున్న 3 సారాయిసీసాలతో, కాపుడు పరికరాలతో—

ముమ్మరపాళెం ఎల్లసిరి పోలయ్యను, కాపుడు పరికరాలు, సారాయివాసనపోస్తున్న ఒకసీసాతో.

ముమ్మరపాళెం మెండిల కోటయ్యను పులిసిన బెల్లపుపాగుకుండ, కాపుడుపరికరాలతో—

కుమ్మరపాళెం శేబాకుల వెంకయ్యను, యింటి ముందువున్న కాపుడుసారాయిసీసాతో—

కుమ్మరపాళెం అలపాకం పెంచలును 8 గాలన్ల పులిసిన బెల్లపుపాగుకుండతో—

పులిపాక రామసుబ్బయ్యను 5 గాలన్ల పులిసిన బెల్లపుపాగుకుండ. కాపుడు పరికరాలతో.

ఈదూరు మాలవాడ పన్నం కాశయ్యను 2 డ్రాముల కొంగసారాయి సీసా, యిటుకల్రింద భూమిపెట్టుండ్ల మరికొంత సారాయి సీసాలతో.

వేగోర మస్తానమ్మను ఒక డ్రాము సారాయి సీసాతో.

మత్నారపు కోటయ్యను 7½ డ్రాముల కొంగ సారాయితో- కాపుడు పరికరాలతో.

కావర్ల పోలమ్మను 4 గాలన్ల పుటక ల కుండతో.

ఈదూరు మాలవాడకు చెందిన కర్ల పాపయ్యను 1½ డ్రాము కొంగసారాయితో కూడూరు ప్రాహిబిషన్ పోలీసు పట్టుకొన్నది.

నెల్లూరుబజారు

మొలగొలుకులు	పు 1కి	రూ.	205-0-0
కేసర్లు	,,		185-0-0
ఈశ్వర్లు	,,		185-0-0
రాగులు	,,		180-0-0
జొన్నలు	,,		220-0-0
వులవలు	తూము 1కి		18-0-0
పిల్లిపెసర్లు	,,		16-8-0
నల్లపెసలు	,,		38-0-0
పచ్చపెసలు	,,		28-0-0
మినుములు	,,		32-0-0
కందులు	,,		28-0-0
నువ్వులు	,,		31-8-0
దేశిమిర్చి	మణుగు		30-0-0
చింతపండు	,,		8-0-0
వుప్పు	కట్ట 1కి		3-1-0

విమర్శలు - విశేషాలు

(1 పేజీకొరవ)

ఆంధ్ర విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ పదవికి సర్ కట్టమంచి రామలింగారెడ్డిగారు రాజీనామా యిచ్చారు. ఈ స్థానానికిపత్ర్ని నెలాఖరులోగా ఎన్నిక జరగవలసివుంది. దీనికి పోటీకేసివారిలో యూనివర్సిటీ కౌన్సిల్ ప్రిన్సిపాలు వి. యస్. కృష్ణ బెజవాడ గోపాలరెడ్డి, కొండ రామమూర్తి గార్లపేర్లు వినవస్తున్నాయి. ఇప్పటి ఎన్నిక పద్ధతిలో బ్రాహ్మణులవచ్చుటకవీలులేదని, అందువల్ల రామమూర్తిగారికి అవకాశంలేదని, బెజవాడ గోపాలరెడ్డి, వి. యస్. కృష్ణగార్లను కమ్మ-రెడ్డి రంగుయిచ్చి పోటీ జరుగుతున్నది. 'ఆంధ్ర హిందూ'. గోపాలరెడ్డిగారు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడనికూడా అంటున్నది యీ పత్రిక.

ఈ పత్రిక మాటేనిజమైతే అందరు సంతోషించవలసిన విషయం. గోపాలరెడ్డిగారు నిలకడగలవ్యక్తి. అవినీతి, అక్రమాలకుదూరంగా వుండేవ్యక్తి. మంత్రివర్గంలోకూడా తన శాఖను మచ్చలేకుండా, సక్రమంగా ప్రతిభాపూర్వకంగా నిర్వహిస్తున్నవ్యక్తి. మొదటినుండి సాహిత్యాభిలాష, విద్యావిషయక సమస్యలలో ఆసక్తిగల వ్యక్తి. నిజాయితీగల యిలాటివ్యక్తి అప్రతిహత కలుషపూరిత మంత్రివర్గ రాజకీయాలలో వుండే దానికంటే, యిటువంటి గౌరవపూర్వక పదవులలో వుండి పైకిరావడం ఎంతో బాగుంటుంది.

కాని ప్రధాని కుమారస్వామిరాజా గోపాల రెడ్డిగారిని మంత్రివర్గంనుండి జారవిడువటానికిష్టంగా యిష్టపడడంలేదని, అందువల్ల పోటీకేసే ఆలోచనకే గోపాలురెడ్డిగారు వదలుకొన్నారని తెలుస్తున్నది. ఇదివరకు తాత్కాలికంగా ఆపదవిస్వీకరించుటకు కూడా రామస్వామి రెడ్డియారు ఒప్పుకోలేదు—

ఏమైనా గోపాలరెడ్డిగారు మంత్రివర్గంనుంచి బయటపడి, ఆంధ్రవిశ్వవిద్యాలయ వుపాధ్యక్ష పదవిని స్వీకరించడం వుత్తమంగా వుంటుందని మాసలహా.

ఆంధ్రదేశమంతటా విజయదశమికి విడుదల

భరణీవారి

అతీతమైన ప్రణయగాధ

లైలా-మజ్ను

దర్శకుడు : రామకృష్ణ

—— తారాగణం ——

భానుమతి * నాగేశ్వరరావు * సి. యస్. ఆర్. * శివరావు * శ్రీరంజని * అరణి * కృష్ణమూర్తి
హేమలత * సీతారాం * సురభి బాలసరస్వతి మొదలగువారు

నృత్యము: లలిత * పద్మిని

నిర్మాతలు భరణీ పిక్చర్సు మద్రాసు 17

ఛాయ: బి. యస్. రంగా. సంగీత దర్శకుడు: సుబ్బరామన్. నృత్యదర్శకుడు: రాఘవయ్య రచన: సముద్రాల

విడుదల ఆంధ్ర, సీడెడ్, నైజాము : పూర్ణాపిక్చర్సు - బెజవాడ : మైసూరు, ప్రభాత పిక్చర్సు
బెంగుళూరు సిటీ. : తమిళనాడు, జూపిటర్ పిక్చర్సు సర్క్యూట్ మదరాసు.

Printer, Publisher & Managing Editor N. V. Rama Naidu Zamin Ryot Power Press 170 Thipparajuvari St., Nellore